
VASANTH KUMAR
Director
Victoria
Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628134, 27674037
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com
AAERI
QEAC No. E334

PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక


Host On Your Domain
Hosting / Admin Panel
Page Builder / Social Links
Responsive Design
Advertisement Spaces
Search Engine Optimization
XML Sitemap
Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456


సంపుటి: 5 సంచిక: 310, పేజీలు - 08
బుధవారం, ఏప్రిల్ 29, 2026 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD



# బండ్లగూడలో భూ 'రాక్షసం'

- ఫ్రీడమ్ ఫైటర్ పేరిట రూ.800 కోట్ల భారీ దోపిడీ
- ఎంగిలి మెతుకులకు వ్యవస్థను అమ్మేసిన అధికారులు..?
- త్యాగధనుల పేరుతో అక్రమార్కుల 'విశ్వరూపం'
- విజిలెన్స్ విచారణలో షాకింగ్ నిజాలు!



డీ. భాస్కర్ రెడ్డి





లచ్చి రెడ్డి



GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT

From
The Collector & District Magistrate,
Medchal Malkajgiri District

To
The Revenue Divisional Officer,
Keesara Division,
Medchal Malkajgiri District

Lr.No.E2/364/2025, dated.19.01.2026

Sir,

Sub: Lands – Medchal Malkajgiri District - Keesara Division - Uppal Mandal Bandlaguda Village - Sy.No.36/5 - Complaint received – Instructions issued- Regarding.

Ref: 1. Tahsildar, Uppal Mandal, Lr.No.B/724/2025, dated.06.06.2025.
2.The RDO, Keesara Division, Lr.No.B/577/2025, dated.18.09.2025.
3.This office lr.no.even, dt:-22-11-2025 addressed to the Government in Home department.
4.The Govt memo.no.32259/LM&FF/A2/2025, Revenue (Land matters & Freedom Fighters) Dept, dt:-31-12-2025.

&&&

Your attention is invited to the subject cited and reference 3rd cited, wherein, report is submitted to address the Home Department of Telangana State to ascertain whether Rachakonda Kanakaiah was Freedom fighter or not for further conclusion of the matter.

In the reference 2nd cited, the Government was addressed to communicate the list of freedom fighters pertaining to erstwhile Ranga Reddy District or any other details/documents to confirm whether Sri. Rachakonda Kanakaiah was a freedom fighter/political sufferer, so as to take further necessary action in the matter.

In the reference 3rd cited, the Government have informed that, after thorough search, the details of Rachakonda Kanakaiah (freedom fighter) is not traced out.

In view of the above, it is requested to take necessary action as per the Telangana Bhu Bharati (Record of Rights in land) Act, 2025 read with Telangana Bhu Bharati (Record of Rights in land) Rules, 2025 duly issuing notices to all the concerned.

Yours faithfully,
Sd/-
District Collector,
Medchal Malkajgiri District

//Attested//
Superintendent, Collectorate,
Medchal Malkajgiri District

// Issued Under RTI Act //

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అధికార గర్వం, అధికారుల అవినీతి దాహం తోడైతే ప్రభుత్వ ఆస్తులకు రక్షణ ఉండదని బండ్లగూడ భూ కుంభకోణం నిరూపించింది. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుల పేరును కూడా వదలకుండా, నకిలీ పత్రాలతో అక్షరాలా రూ. 800 కోట్ల విలువైన ప్రభుత్వ సంపదను కొల్లగొట్టేందుకు పక్కా స్కెచ్ వేశారు. ఉప్పల్ మండలం బండ్లగూడలోని సర్వే నంబర్ 36/5లో సాగిన ఈ అక్రమ భాగోతం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోందని సామజిక కార్యకర్త బాబా గౌడ్ పేర్కొన్నారు.

## కుంభకోణం వెనుక 'సూత్రధారి' - యంత్రాంగం బరితెగింపు!

ఈ బహుకోణ కుంభకోణంలో ప్రధాన సూత్రధారి దేపా భాస్కర్ రెడ్డి అని దర్యాప్తులో తేలింది. రాచకొండ కనకయ్య అనే వ్యక్తికి, అసలు ఉనికిలో లేని 'స్వాతంత్ర్య సమరయోధుడి' ముసుగు తొడిగి, ఫోర్జరీ రికార్డులతో సుమారు 10 ఎకరాల అత్యంత విలువైన భూమిని తన ఖాతాలో వేసుకునేందుకు తెగబడ్డారు.

'కంచె చేను మేసిన చందంగా' వ్యవస్థను కాపాడాల్సిన అప్పటి ఉప్పల్ తహశీల్దార్ రమేష్ కుమార్, కీసర ఆర్డీఓ లచ్చిరెడ్డి నిబంధనలను తుంగలో తొక్కి అక్రమార్కులకు రెడ్ కార్పెట్ పరిచారు. కళ్లు మూసుకుని రిపోర్టులు ఇచ్చారా? లేక కాసుల కక్కుర్తితో ఆత్మగౌరవాన్ని అమ్ముకున్నారా? అన్నది ఇప్పుడు సమాజం అడుగుతున్న సూటి ప్రశ్న.

## ప్రభుత్వ ఖజానాకు భారీ కన్నం

బహిరంగ మార్కెట్లో గజం లక్షల్లో పలుకుతున్న ఈ ప్రాంతంలో, సర్కారు భూమిని ప్రైవేటు పరం చేయడం ద్వారా ప్రభుత్వానికి వందల కోట్ల నష్టం వాటిల్లింది. ఇది కేవలం భూమి కబ్జా మాత్రమే కాదు, ప్రజల నమ్మకంపై జరిగిన దాడి.

## త్యాగధనుల పేరిట దగా.. బట్టబయలైన బండారం!

స్వాతంత్ర్య సమరయోధుల జాబితాలో లేని వ్యక్తిని 'ఫ్రీడమ్ ఫైటర్'గా చిత్రించడం ఈ కుంభకోణంలో అత్యంత హేయమైన అంశం. సామాజిక కార్యకర్త పట్నం బాబా గౌడ్ సాహసోపేతమైన పోరాటంతో ఈ అక్రమ సామ్రాజ్యం కుప్పకూలింది. హోం శాఖ, రెవెన్యూ విభాగాల రికార్డుల్లో ఎక్కడా లేని వ్యక్తికి భూమిని ఎలా కేటాయించారో అధికారులకే తెలియాలి. ఇది అక్షరాలా 'గద్దల' వేట.

"ప్రభుత్వ భూమి అంటే పాలకుల జాగీరు కాదు, అది ప్రజల ఆస్తి. త్యాగధనుల పేరు చెప్పి దోచుకున్న ఈ తిమింగలాలను, వారికి సహకరించిన అవినీతి అధికారులను కఠినంగా శిక్షించాలి."
– బాధిత ప్రజల ఆగ్రహం

## ప్రభుత్వ యాక్షన్: క్రిమినల్ వేట షురూ!

విజిలెన్స్ విచారణలో అక్రమాలు అడ్డంగా దొరికిపోవడంతో సీసీఎల్ఏ కఠిన ఆదేశాలు జారీ చేసింది:

1. తక్షణ స్వాధీనం: తెలంగాణ భూ భారతి చట్టం 2025 ప్రకారం, ఆ 10 ఎకరాలను స్వాధీనం చేసుకుని ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు ఆదేశాలు అందాయి.
2. క్రిమినల్ కేసులు: ఫోర్జరీ పత్రాల సృష్టికర్త భాస్కర్ రెడ్డితో పాటు, విధులను విస్మరించిన అధికారులపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.
3. సమగ్ర ప్రక్షాళన: ఈ కుంభకోణం వెనుక ఉన్న అసలు 'పెద్దల' జాతకాలను బయటకు తీసేందుకు విజిలెన్స్ రంగంలోకి దిగింది.

అక్రమంగా విక్రయించిన ప్లాట్ల విషయంలో కొనుగోలుదారులు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. అధికారుల అండ ఉన్నా, రాజకీయ బలం ఉన్నా ప్రజల ఆస్తిని కాజేస్తే జైలు గోడలు తప్పవు, ఈ ఘటన భూ కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తోంది.

## ఒకసారి చేతులు కలిపితే పూర్తి బాధ్యత మాదే

– విశాఖలో గూగుల్ ఆధ్వర్యంలో భారత్ ఏఐ శక్తి కాంక్లేవ్



2లో..

## తెలంగాణకు కొత్త పోలీస్ బాస్

– నూతన డీజీపీ సీవీ ఆనంద్ నియామకం


2లో..

# గులాబీ దళం రీలోడెడ్



## – కేసీఆర్ ప్రక్షాళన పర్వం

- పాత నేతలకు చెక్, యువతకు జై
- విద్యార్థులతోనే బీఆర్ఎస్ పునర్నిర్మాణం
- కేసీఆర్ మాస్టర్ ప్లాన్ వర్కవుట్ అవుతుందా?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాల్లో మరోసారి విద్యార్థి శంఖారావం వినిపించాలని గులాబీ అధినేత కేసీఆర్ భావిస్తున్నారు. ఉద్యమ కాలంలో కేసీఆర్ పిలుపుతో ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాలు ఎలాగైతే కదిలాయో అదే తరహా ఇంటెన్సిటీని ప్రస్తుత రాజకీయ పోరాటాల్లోకి తీసుకురావడమే లక్ష్యంగా బీఆర్ఎస్ అడుగులు వేస్తోంది.

2లో..

# సిక్కింలో మోదీ 'ఫుట్‌బాల్' సందడి

## – రూ. 4 వేల కోట్లతో అభివృద్ధి ప్రాజెక్టుల జాతర!



గ్యాంగ్ టాక్ (ప్రశ్న న్యూస్) ప్రధాని మోదీ ఒక్కసారిగా ఫుట్ బాల్ ప్లేయర్ అయిపోయారు. యువతతో కలిసి వరుస గోల్స్ చేసి సందడి చేసారు. వరుసగా ఎన్నికల ప్రచారంలో బిజీ బిజీగా గడిపిన ప్రధాని కొత్త లుక్ లో దర్శనం ఇచ్చారు. బెంగాల్ లో చివరి రోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మంగళవారం సిక్కిం పర్యటన కు గ్యాంగ్ టక్ చేరుకున్నారు. అక్కడ సరదాగా ప్రధాని ఫుట్ బాల్ ఆడిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నిత్యం సమీక్షలు, సమావేశాలు రాజకీయాలతో బిజీగా ఉండే ప్రధాని మోదీ కొత్త లుక్ లో సిక్కిం లో కనిపించారు. స్పోర్ట్స్ జర్సీలో యువతతో కలిసి ఫుట్ బాల్ ఆడారు. సరాదాగా గడిపారు. వారితో కలిసి పోటీ పడి గోల్స్ చేసారు.

2లో..

# ప్రపంచం గూగుల్‌లో వెతికితే.. గూగుల్ ఏపీని వెతుక్కుంది

- విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన
- చంద్రబాబు, కేంద్రమంత్రులు, గూగుల్ ప్రతినిధులు హాజరు
- రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో గూగుల్ డేటా సెంటర్

2లో..



## ఒకసారి చేతులు కలిపితే పూర్తి బాధ్యత మాదే

విశాఖపట్నం (ప్రశ్న న్యూస్) విశాఖపట్నం కేంద్రంగా భారతదేశ డిజిటల్ ప్రగతిలో ఒక సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టామని, ఇది కేవలం గూగుల్ ఏఐ డేటా సెంటర్ ప్రారంభం మాత్రమే కాదని, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు కీలకమైన మలుపు అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. గూగుల్ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్ హోటల్‌లో మంగళవారం జరిగిన 'భారత్ ఏఐ శక్తి కాంక్లేవ్'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా, విశాఖ అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వ దార్శనికతను, లక్ష్యాలను ఆయన స్పష్టంగా వివరించారు. పెట్టుబడుల విషయంలో ఎంవోయూలపై కాకుండా, షేక్ హ్యాండ్‌లపై నమ్మకం ఉంచుతామని, ఒకసారి చేతులు కలిపితే ఆ ప్రాజెక్టును తమదిగా భావించి పూర్తి బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామని, పారిశ్రామికవేత్తలు పెద్దఎత్తున ఏపీ, విశాఖలో పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గూగుల్ క్లౌడ్ గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాష్ కోలేతో పాటు 49 కంపెనీల ప్రతినిధులు, పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు."దశాబ్దాలుగా దేశ ఖనిజ సంపదను ప్రపంచానికి అందించిన విశాఖ నగరం.. ఉక్కు పునాదులపై నిర్మితమైంది. కానీ నేడు, ఈ ఉక్కు నగర పునాదులను కృత్రిమ మేధ (ఏఐ) విప్లవంపై నిర్మించబోతున్నాం. మన దేశ భవిష్యత్తును వైజాగ్ నిర్మించబోతోందని నేను బలంగా విశ్వసిస్తున్నాను" అని లోకేష్ పేర్కొన్నారు. ప్రపంచం భారీ పరిశ్రమల నుంచి డిజిటల్ మౌలిక సదుపాయాల వైపు, తయారీ నుంచి మెషిన్ ఇంటెలిజెన్స్ వైపు వేగంగా మారుతోందని, ఈ మార్పులో విశాఖ కీలక పాత్ర పోషించనుందని తెలిపారు.

### 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి.. 2 లక్షల ఉద్యోగాలు

గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటు చరిత్రాత్మకమని మంత్రి అభివర్ణించారు. దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అయిన 15 బిలియన్ డాలర్లతో పాటు, ఒక గిగా వాట్ సామర్థ్యం గల డేటా సెంటర్ ఎకోసిస్టమ్ ఇక్కడ రూపుదిద్దుకోనుందని తెలిపారు. తొలిసారిగా విశాఖలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లు ఏర్పాటు కానున్నాయని, కనెక్టివిటీ విషయంలో ఇతర రాష్ట్రాలతో దీటుగా పోటీ పడతామని చెప్పారు. "ఒకప్పుడు ఓడరేవులు ఈ నగరాన్ని ప్రపంచంతో భౌతికంగా కలిపితే, ఇప్పుడు ఈ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లు డిజిటల్‌గా అనుసంధానిస్తాయి. ఈ పెట్టుబడి వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 2 లక్షల ఉద్యోగాలు వస్తాయి. ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ కాదు, ఆర్థికాభివృద్ధికి ఒక మల్టిప్లయర్," అని లోకేష్ వివరించారు.

### 2047 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా విశాఖ

2047 నాటికి విశాఖ ఎకనమిక్ రీజియన్‌ను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేష్ స్పష్టం చేశారు. ఇటీవలే ఆర్సెలార్ మిట్టల్‌తో కలిసి గ్రీన్ స్టీల్ సిటీకి శంకుస్థాపన చేశామని, అదేవిధంగా ఏఐ, డేటా, ఫార్మా, మెడికల్ డివైసెస్ రంగాల్లో భారీ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధిని ఉదాహరణగా చూపుతూ, "ఒకప్పుడు సైబర్ టవర్స్ నిర్మాణానికి చంద్రబాబు గారు సంకల్పించినప్పుడు అందరూ ఎగతాళి చేశారు. కానీ, స్పష్టమైన విజన్‌తో అది సాధ్యమైంది. హైదరాబాద్‌లో 30 ఏళ్లలో సాధించిన అభివృద్ధిని, విశాఖలో రాబోయే 10 ఏళ్లలోనే సాధించి చూపిస్తాం," అని ధీమా వ్యక్తం చేశారు.

### అదే మమ్మల్ని ముందుకు నడిపిస్తోంది

ఆంధ్రప్రదేశ్ నూతన రాష్ట్రమని, అందుకే తమలో అభివృద్ధి పట్ల కసి, పట్టుదల ఎక్కువగా ఉన్నాయని మంత్రి అన్నారు. "చరిత్రలో నాలుగుసార్లు రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాల్సిన అవసరం మాకు పడింది. మొదట మద్రాసులో, తర్వాత కర్నూలు రాజధానిగా, ఆ తర్వాత హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకుని విడిపోయాం. ఈ అనుభవమే మమ్మల్ని ముందుకు నడిపిస్తోంది. మమ్మల్ని ఒక స్టార్టప్‌లా చూడండి" అని పారిశ్రామికవేత్తలను కోరారు. మా కేబినెట్‌లో 25 మంది మంత్రుల్లో 17 మంది, శాసనసభ్యుల్లో సగం మంది కొత్తవారేనని, అందరం ఉత్సాహంతో పనిచేస్తున్నామని చెప్పారు.

## తెలంగాణకుకొత్త పోలీస్ బాస్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా సీవీ ఆనంద్ నియామకం అయ్యారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం డీజీపీగా ఉన్న శివధర్ రెడ్డి ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. 1991 బ్యాచ్ కు చెందిన సీవీ ఆనంద్ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పదవి నుంచి బదిలీ అయ్యారు. ఇక పోలీసు శాఖలో వివిధ కీలక పదవుల్లో పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. అటు పోలీస్ అధికారిగా మాత్రమే కాకుండా.. మాజీ క్రికెటర్ గానూ సీవీ ఆనంద్ కు ప్రత్యేక గుర్తింపు ఉంది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ గా ఆయన రెండు సార్లు పనిచేశారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ గా కూడా తన సేవలను అందించారు. ఆ సమయంలో సినిమా పైరసీ ముఠాను పట్టుకున్న విషయం తెలిసిందే. ఇక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం ఆరుగురు డీజీపీలుగా పనిచేశారు. వారిలో కేవలం ఇద్దరు మాత్రమే పూర్తికాలపు డీజీపీలుగా సేవలందించారు. తెలంగాణ తొలి డీజీపీగా అనురాగ్ శర్మ పూర్తికాలం పనిచేయగా ఆ తర్వాత మహేందర్ రెడ్డి కూడా పూర్తికాలం పాటు డీజీపీగా సేవలందించారు. ఇప్పుడు సీవీ ఆనంద్ తెలంగాణకు మూడో పూర్తి కాలపు డీజీపీ కానున్నారు.
ఇక సీవీ ఆనంద్ 1968లో రంగారెడ్డి జిల్లాలో జన్మించారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ఆయన విద్యాభ్యాసం పూర్తిచేశారు. ఆ తర్వాత ఉస్మానియా యూనివర్సిటీ, నిజాం కాలేజీల్లో ఉన్నత విద్యను అభ్యసించారు. ఎకాడమిక్స్ తో పాటు క్రికెటర్ గానూ సీవీ ఆనంద్ కు మంచి గుర్తింపు ఉంది. ఆయన క్రికెటర్ గా అండర్-19, అండర్-22 స్థాయిల్లో హైదరాబాద్ జట్టు తరఫున ఆడారు. అలా అండర్-19 జాతీయ జట్టులో చోటు దక్కించుకున్నారు. ఆ తర్వాత సివిల్స్ లక్ష్యంగా ప్రిపరేషన్ మొదలు పెట్టి 1990 లో 147 వ ర్యాంకు సాధించారు సీవీ ఆనంద్. 1993లో వరంగల్ రూరల్ ఏఎస్పీగా తొలిసారి బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత నిజామాబాద్ ఎస్పీగా ప్రొమోట్ అయ్యారు. నిజామాబాద్ ప్రాంతంలో నక్సలైట్ల నిర్మూలన కోసం నిర్వహించిన కూంబింగ్ ఆపరేషన్ లో కీలక పాత్ర పోషించారు. ఆ తర్వాత కృష్ణా జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు.

## సిక్కింలో మోదీ 'ఫుట్‌బాల్' సందడి

గ్యాంగ్‌టక్‌లో స్థానిక యువతీ, యువకులు ఫుట్‌బాల్ ఆడుతుండగా అక్కడకు వెళ్లిన మోదీ వారితో కాసేపు మాట్లాడారు. తాను సైతం ఫుట్‌బాల్ ఆడతానని వారితో చెప్పారు. కాసేపట్లోనే స్పోర్ట్స్ జెర్సీ ధరించి వచ్చి ఆటగాళ్లతో సరదాగా ఫుట్‌బాల్ ఆడారు. గోల్స్ సైతం కొట్టారు. ఇందుకు సంబంధించిన చిత్రాలను ఎక్స్ మాధ్యమంలో ప్రధాని పంచుకున్నారు. ఇప్పుడు ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. బెంగాల్ లో రెండో విడత పోలింగ్ కు సంబంధించిన ప్రచారం సోమవారంతో పూర్తయింది. చివరి రోజున ప్రచారంలో పాల్గొన్న ప్రధాని గెలుపు పైన ధీమా వ్యక్తం చేసారు.

### బెంగాల్ ఎన్నికల్లో గెలుపు పై ధీమా

ఇక, వరుసగా అయిదు రాష్ట్రాల ఎన్నికల ప్రచారం పూర్తి కావటంతో ఇక రెగ్యులర్ పాలనా వ్యవహారాల పైన ప్రధాని ఫోకస్ చేసారు. అందులో భాగంగా ఈ రోజు సిక్కిం పర్యటనకు వెళ్లారు. అక్కడ పలు డెవలప్ మెంట్ కార్యక్రమాలకు ప్రారంభోత్సవం శంకుస్థాపనలు చేస్తున్నారు. అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ ఈ సారి భారీ అంచనాలతో ఉంది. బెంగాల్ లో గెలిచి తీరుతామని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రధాని సైతం చివరి రోజు ప్రచార సభలో తాను బెంగాల్ నుంచి తిరిగి వెళ్తున్నానని మే 4 ఫలితాల తరువాత బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తిరిగి వస్తానని వ్యాఖ్యానించారు. నేడు బెంగాల్ లో రెండో విడత పోలింగ్ జరగనుంది. ఈ సమయంలో ప్రధాని మోదీ ఇంత రిలాక్స్ మూడ్ లో స్పోర్ట్స్ జర్సీలో కొత్త లుక్ లో ఫుట్ బాల్ ఆడుతూ కనిపించటం పైన సోషల్ మీడియాలో ఆసక్తి కర పోస్టులు కనిపిస్తున్నాయి.

# గులాబీ దళం రీలోడెడ్

### యువశక్తే ఆయుధంగా కేసీఆర్ రీ-లోడింగ్

తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ ప్రత్యక్షంగా రంగంలోకి రాకముందే విద్యార్థి లోకం రహదారులపైకి వచ్చింది. విద్యార్థుల పోరాటమే ఆనాడు రాజకీయ పార్టీలను ఉక్కిరిబిక్కిరి చేసింది. ఇప్పుడు అదే వ్యూహాన్ని కేసీఆర్ మళ్ళీ నమ్ముకున్నారు. ప్రతి కాలేజీలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగ కమిటీలను బలోపేతం చేయాలని, యువతను ఫుల్ టైమ్ పొలిటికల్ వారియర్స్ 'గా మార్చాలని ఆయన ఆదేశించడం వెనుక ఒక బలమైన కారణం ఉంది. అధికారంలో ఉన్నప్పుడు పార్టీ యంత్రాంగం కొంత స్తబ్దుగా మారినా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేయాలంటే విద్యార్థుల తెగువ అవసరమని ఆయన గుర్తించారు.

### ఉద్యమ ఇంటెన్సిటీ రాజకీయాలకు సాధ్యమేనా?

అయితే, ఉద్యమ కాలం నాటి సెంటిమెంట్ వేరు, ఇప్పటి రాజకీయ అవసరాలు వేరు. ఆనాడు ప్రత్యేక రాష్ట్రం అనే ఏకైక లక్ష్యం విద్యార్థులను భావోద్వేగంతో ఏకం చేసింది. కానీ నేడు ఉపాధి కల్పన, ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్ వంటి అంశాలే విద్యార్థి రాజకీయాలను శాసిస్తున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ వంటి వారి నేతృత్వంలో అసెంబ్లీ ముట్టడి, ఫీజుల బకాయిలపై నిరసనలు చేపడుతూ యాక్టివ్ అవుతున్నారు. కానీ, రాజకీయ ప్రయోజనాల కోసం చేసే పోరాటాలకు విద్యార్థులు ఏ మేరకు స్వచ్ఛందంగా కదులుతారనేది ప్రశ్నార్థకమే.

### కేసీఆర్ మార్క్ వ్యూహం.. ఆకర్షణే ప్రధానం

కేసీఆర్ కేవలం నిరసనలకే పరిమితం కాకుండా, యువతకు రాజకీయ ప్రాధాన్యత కల్పించే దిశగా అడుగులు వేస్తున్నారు. కాలేజీ స్థాయిలోనే నాయకత్వ లక్షణాలు పెంచి, వారిని భవిష్యత్ ఎన్నికల ముఖచిత్రంగా చూపడం ద్వారా కొత్త రక్తాన్ని పార్టీలోకి ఎక్కించాలనుకుంటున్నారు. ప్రభుత్వంపై పోరాడే క్రమంలో విద్యార్థులు ఎదుర్కొనే కేసులను, సమస్యలను పార్టీ అండగా నిలబడి చూసుకుంటుందని భరోసా ఇవ్వడం ద్వారా వారిని యాక్టివ్ మోడ్ లోకి తీసుకురావాలని చూస్తున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై విద్యార్థుల్లో ఉన్న చిన్నపాటి అసంతృప్తిని కూడా వదులుకోకూడదని బీఆర్ఎస్ భావిస్తోంది. ప్రత్యేకించి విద్యా రంగానికి కేటాయింపులు, నిరుద్యోగ భృతి వంటి హామీలపై ఉన్న వ్యతిరేకతను విద్యార్థి కమిటీల ద్వారా క్షేత్రస్థాయికి తీసుకెళ్లడం కేసీఆర్ మాస్టర్ ప్లాన్. విద్యార్థులు రోడ్లెక్కితే అది సృష్టించే ఇంపాక్ట్ మీడియాలోనూ, ప్రజల్లోనూ బలంగా ఉంటుంది. ఇది రాజకీయంగా బీఆర్ఎస్‌కు మళ్లీ పూర్వవైభవం తీసుకువస్తుందని ఆశిస్తున్నారు.

### కేసీఆర్ ప్లాన్ ఫలిస్తుందా.?

విద్యార్థులను రాజకీయాల కోసం రోడ్లపైకి తీసుకురావడం కేసీఆర్ లాంటి చతురత కలిగిన నేతకు పెద్ద కష్టమేమీ కాకపోవచ్చు. కానీ, కేవలం ప్రభుత్వంపై విమర్శలకే పరిమితం కాకుండా, విద్యార్థుల కెరీర్‌కు బీఆర్ఎస్ ఏ రకమైన భరోసా ఇస్తుందనే స్పష్టత ఇవ్వాల్సి ఉంటుంది. రాజకీయ సమీకరణలు మారుతున్న తరుణంలో, ఈ విద్యార్థి కమిటీలు బీఆర్ఎస్‌కు ఏ మేరకు బూస్టర్ డోస్ గా మారుతాయో చూడాలి. ఏది ఏమైనా, కేసీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి సెగ పుట్టించడం ఖాయం అనుకోవచ్చు.

## ప్రపంచం గూగుల్‌లో వెతికితే..
## గూగుల్ ఏపీని వెతుక్కుంది



విశాఖపట్నం (ప్రశ్న న్యూస్) విశాఖ జిల్లా తర్లువాడ వేదికగా 'గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్'కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మంగళవారం శంకుస్థాపన చేశారు. గూగుల్ గ్లోబల్ ఇన్‌ఫ్రా వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే, ఐటీ మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. అదానీ కనెక్స్, ఎయిర్ టెల్ నెక్స్‌ట్రా భాగస్వామ్యంతో సుమారు 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో ఈ క్లౌడ్ డేటా సెంటర్ రూపుదిద్దుకోనుంది. తర్లువాడ, రాంబిల్లి, అడవివరం ప్రాంతాల్లో 600 ఎకరాల విస్తీర్ణంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్‌ను గూగుల్ నిర్మిస్తోంది.
శంకుస్థాపన అనంతరం జరిగిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్వేగభరితంగా ప్రసంగించారు. "ప్రపంచమంతా గూగుల్‌లో సమాచారం కోసం సెర్చ్ చేస్తుంటే, గూగుల్ సంస్థ తన అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకోవడం గర్వకారణం" అని ఆయన పేర్కొన్నారు. 30 ఏళ్ల క్రితం సైబరాబాద్‌ను నిర్మించి ఐటీ విప్లవానికి నాంది పలికామని, నేడు విశాఖలో గూగుల్ రాకతో ఏపీ చరిత్రలో ఏప్రిల్ 28వ తేదీ శాశ్వతంగా నిలిచిపోతుందని అన్నారు. ఈ ప్రాజెక్టు దేశానికే గ్రోత్ ఇంజన్‌గా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఏపీ - ఏఐ డేటా గేట్‌వే

ఈ ప్రాజెక్టును 2028 సెప్టెంబరు నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా నిర్దేశించారు. ప్రాజెక్టుకు అవసరమైన నీటి సమస్యను పరిష్కరిస్తామని, 60 రోజుల్లోనే గోదావరి నీటిని విశాఖకు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. గూగుల్ ఏఐ హబ్ ద్వారా కేవలం పెట్టుబడులే కాకుండా, పరిపాలనలో కూడా విప్లవాత్మక మార్పులు రానున్నాయి. సీఎంఓలో తనకు సహకరించేందుకు ఒక 'ఏఐ అసిస్టెంట్'ను కూడా నియమించుకోనున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. ఇది సుపరిపాలనలో సరికొత్త మైలురాయి కానుంది.

### ఉత్తరాంధ్ర దశ మార్చనున్న ప్రాజెక్టులు

గూగుల్ రాకతో ఉత్తరాంధ్ర ముఖచిత్రం మారిపోనుందని సీఎం తెలిపారు. గతంలో వలసలకు నిలయంగా ఉన్న ఉత్తరాంధ్ర, ఇకపై ఉద్యోగాలకు చిరునామాగా మారుతుందన్నారు. ట్యాలెంట్ మైగ్రేషన్‌కు తెరపడి, ఇతర ప్రాంతాల నుంచి యువత ఇక్కడికే వలస వస్తారని ధీమా వ్యక్తం చేశారు. జూలైలో ప్రధాని మోదీ చేతుల మీదుగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం కానుందని, 2028 నాటికి ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నుంచి ఎగుమతులు మొదలవుతాయని వివరించారు. అనకాపల్లి జిల్లా మరో 'రంగారెడ్డి జిల్లా'లా అభివృద్ధికి కేంద్రబిందువు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### రైల్వే జోన్ సాకారం.. పెట్టుబడుల్లో నెంబర్ 1

సౌత్ కోస్టల్ రైల్వే జోన్‌కు జూన్ 1వ తేదీ నుంచి అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేస్తున్నందుకు కేంద్ర రైల్వే మంత్రికి ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. దేశంలోకి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే రావడం విశేషమన్నారు. ప్రాజెక్టుల గ్రౌండింగ్‌లో ఏపీ నెంబర్ వన్‌గా ఉందని, 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని పునరుద్ఘాటించారు. గ్రీన్ ఎనర్జీ రంగంలోనూ 90 గిగావాట్ల ఉత్పత్తికి ఒప్పందాలు జరిగాయని, విశాఖ కేంద్రంగా ఏపీ గ్లోబల్ టెక్ మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలుస్తుందని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## ప్రపంచస్థాయి నగరంగా "ఫ్యూచర్ సిటీ"


**- ఫ్యూచర్ సిటీలో సీపీ భవనానికి సీఎం రేవంత్ శంకుస్థాపన**
**- రైతులు భూములిచ్చి సహకరించాలని విజ్ఞప్తి**
**- ప్రతిపక్షాల మాటలు పట్టించుకోనని వ్యాఖ్య**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును మార్చేలా ఇబ్రహీంపట్నం ప్రాంతంలో భారత్ ఫ్యూచర్ సిటీ ని అద్భుత నగరంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ కార్యాలయ శంకుస్థాపన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నగరం కేవలం భవనాల సముదాయం కాదని, భవిష్యత్ తరాలకు తాము అందించే గొప్ప కానుక అని అభివర్ణించారు. ఏ నగరాలనైతే మనం ఆదర్శంగా తీసుకుంటున్నామో, ఆ న్యూయార్క్, టోక్యో వంటి ప్రపంచస్థాయి నగరాలతోనే పోటీ పడేలా ఈ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని సీఎం వెల్లడించారు. శంషాబాద్ నుండి ముంబై, బెంగళూరు, అమరావతి నగరాలకు బులెట్ రైలు కనెక్టివిటీ రాబోతోందని, ఇది ఈ ప్రాంత అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుందని తెలిపారు. బిల్‌గేట్స్ అయినా, ట్రంప్ అయినా, ఎలాన్ మస్క్ అయినా ఈ నగరంలో పెట్టుబడులు పెట్టకపోతే ఏదో కోల్పోయామనే భావన కలిగేలా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేసే బాధ్యత మా ప్రభుత్వానిది అని ఆయన పేర్కొన్నారు. పెట్టుబడిదారులకు స్వర్గధామంగా ఈ నగరాన్ని తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని వివరించారు.విపక్షాల విమర్శలపై రేవంత్ రెడ్డి తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. ఫ్యూచర్ లేని వాడు ఫ్యూచర్ సిటీ కడుతున్నాడు అని కొందరు ఏడుస్తున్నారని, వారి ఏడుపే తనకు సంగీతంలా వినిపిస్తుందని ఎద్దేవా చేశారు. తన ఎదుగుదలకు ఆ విమర్శలే ఊతమిస్తాయని, అభివృద్ధి దిశగా తన పంథాను ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చుకోబోనని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ కుతంత్రాలకు తావులేకుండా కేవలం ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతామని తేల్చి చెప్పారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణం అనేది ఒక సవాలుతో కూడుకున్న పని అని, అందరూ కలిసి పనిచేస్తేనే ఇది సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ప్రణాళికాబద్ధంగా నగరాన్ని నిర్మించే క్రమంలో చిన్న చిన్న తప్పులు దొర్లినా, అవి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చేసినవి కావని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అనుకోకుండా ఏదైనా పొరపాటు జరిగినా సరిదిద్దడానికి నేను సిద్ధంగా ఉన్నాను, మీరు నమ్మకం పెట్టుకుని ముందుకు నడవండి అని ఆయన ప్రజలకు, అధికారులకు హామీ ఇచ్చారు.
ఈ ఫ్యూచర్ సిటీ కేవలం ఐటీ లేదా పరిశ్రమలకే పరిమితం కాకుండా, హెల్త్ సిటీ, స్పోర్ట్స్ సిటీ, నైపుణ్య విశ్వవిద్యాలయాల మేళవింపుగా ఉండబోతోంది. భవిష్యత్తులో ఈ ప్రాంతం అంతర్జాతీయ వేదికపై తెలంగాణ ఖ్యాతిని చాటుతుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంకల్పం గొప్పగా ఉన్నందున, ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఈ స్వప్నాన్ని సాకారం చేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ భూసేకరణ విషయంలో రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. వారు గర్వంగా, ఆనందంగా పరిహారం తీసుకునేలా చర్యలు చేపడతాము.. భూసేకరణ ప్రక్రియలో రైతుల మనసుల్లో ఎలాంటి అభద్రతా భావం తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి కోసం తమ సొంత భూములను త్యాగం చేసే రైతులను అధికారులు గౌరవించాలని ముఖ్యంగా పేద రైతుల విషయంలో మానవత్వంతో వ్యవహరించాలని ఆయన ఆదేశిచారు. రైతులు మరోచోట మెరుగైన భూమిని కొనుగోలు చేసేలా పారదర్శకమైన ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు.

## ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు మరింత ఆలస్యం

**- జులై చివరి వరకు లేనట్లేనా.?**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో గత కొంతకాలంగా వాయిదా పడుతూ వస్తున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. జులై నెల చివరి వరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ లేనట్లేనా అనే సందేహాలు కలుగుతున్నాయి. దీంతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్న ఆశావహ అభ్యర్థులంతా మరికొంత కాలం వేచి చూడాల్సిన పరిస్థితి తప్పదనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రెండు నెలల పాటు జనగణన ప్రక్రియ నిర్వహించడంతోపాటు ఉద్యోగుల బదిలీలు కూడా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు తమ విధుల్లో బిజీగా ఉండనున్నారు. దీంతో ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని తెలుస్తోంది.ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న పాలనాపరమైన ప్రక్రియలతోపాటు.. విద్యా సంవత్సరం మారనున్న నేపథ్యంలో జులై నెల చివరి వరకు స్థానిక ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని అర్థం అవుతోంది. మే, జూన్ నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తెలంగాణలో జనగణన ప్రక్రియను చేపట్టనుండగా ఈ ప్రక్రియలోనే మొత్తం అధికార యంత్రాంగం నిమగ్నం కానుంది. మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు తెలంగాణలో ఇంటింటి సర్వే నిర్వహించనుండటంతో జనగణన విధుల్లోనే అధికారులందరూ ఉండనున్నారు.మరోవైపు ఇప్పటికే మే 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎత్తివేసింది. ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగుల బదిలీల ప్రక్రియ మొత్తం మే నెల అంతా కొనసాగనుంది. ఆ తర్వాత మళ్లీ జూన్ 1వ తేదీ నుంచి ఉద్యోగుల బదిలీలపై నిషేధం అమల్లోకి రానుంది. అయితే ఆ లోపు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ అసాధ్యమని స్పష్టం అవుతోంది. అదే సమయంలో జూన్ నెలలో రాష్ట్రంలో స్కూళ్లు తిరిగి ప్రారంభం కానున్నాయి. అడ్మిషన్ల పెంపు, స్కూళ్లను మరింత బాగు చేయడం వంటి కార్యక్రమాలపై రాష్ట్ర విద్యా శాఖ ప్రత్యేక దృష్టి పెట్టనుంది. ఇక ఉపాధ్యాయులు కూడా అడ్మిషన్ పనుల్లో బిజీగా ఉండటం వల్ల స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిబ్బంది కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నాయి.మరోవైపు ఇప్పటికే ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించింది. ఈ ఎన్నికలు పూర్తి అయిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తారనే ప్రచారం జరిగింది. దీంతో ఆశావహుల్లో ఉత్సాహం పెరిగింది. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు కులగణన లేదా తాజా జనగణన లెక్కలను ప్రామాణికంగా తీసుకోవాలని యోచిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ జనగణన ప్రక్రియ ముగియకుండా ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలా వద్దా అని రాష్ట్ర ప్రభుత్వం అయోమయంలో పడింది.ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్న వివరాల ప్రకారం జూలై నెల చివరి నాటికి రాష్ట్రంలో జనగణన సర్వేతో పాటు ఉద్యోగుల ట్రాన్స్‌ఫర్ల ప్రక్రియ కూడా ఒక కొలిక్కి వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీంతో ఆ తర్వాత ఆగస్ట్ లేదా సెప్టెంబర్ నెలల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేలా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే అప్పటి వరకు స్పెషల్ ఆఫీసర్ల పాలనలోనే మండల పరిషత్, జిల్లా పరిషత్‌లు కొనసాగనున్నాయి.

## మంత్రి నాదెండ్ల మనోహర్‌ను
## పరామర్శించిన మంత్రులు

**హైదరాబాద్** హైదరాబాద్ లోని మంత్రి నాదెండ్ల మనోహర్ స్వగృహంలో ఆయన్ని మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, అచ్చెన్నాయుడు, అనగాని సత్య ప్రసాద్, సత్య కుమార్ యాదవ్ కలిసి, పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం నాదెండ్ల మనోహర్ ను ఓదార్చి, ధైర్యం చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ సీజ్

**- సికింద్రాబాద్ స్టేషన్‌లో 11.4 కిలోలు**
**- శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 6.15 కిలోలు**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) విశ్వ నగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ మహా నగరంలో డ్రగ్స్ భూతం రోజురోజుకూ పెరిగిపోతుండటం తీవ్ర భయాందోళనలకు గురవుతోంది. స్కూళ్లు, కాలేజీలతోపాటు ఎక్కడపడితే అక్కడే విచ్చలవిడిగా డ్రగ్స్ విక్రయాలు, వినియోగాలు జరుగుతుండటంతో ప్రభుత్వానికి, అధికారులకు పెను సవాల్‌గా మారుతోంది. ఈ నేపథ్యంలోనే డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామని ఇప్పటికే ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం మత్తు పదార్థాల కట్టడి కోసం తెలంగాణ ఈగల్ టీమ్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతుండగా భారీగా మత్తు పదార్థాలు పట్టుబడుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా హైదరాబాద్‌లో భారీ ఎత్తున డ్రగ్స్ దొరకడం తీవ్ర కలకలం రేపుతోంది. రద్దీగా ఉండే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో మంగళవారం రోజున డీఆర్ఐ అధికారులు భారీగా డ్రగ్స్‌ను పట్టుకున్నారు. ఏకంగా 11.4 కిలోల క్రిస్టల్‌మెత్ అనే మత్తు పదార్థాన్ని తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న ఈ డ్రగ్స్ విలువ మార్కెట్‌లో రూ.11.4 కోట్లు ఉంటుందని డీఆర్ఐ అధికారులు అంచనా వేశారు.డీఆర్ఐ అధికారులు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో తనిఖీలు చేపట్టగా అనుమానాస్పదంగా ట్రాలీ బ్యాగులతో వెళ్తున్న ఇద్దరు మహిళలను అడ్డగించారు. అనంతరం వారి బ్యాగుల్లో తనిఖీలు చేయగా అందులో భారీగా డ్రగ్స్ దొరికాయి. దీంతో ఆ ఇద్దరు మహిళలను అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ డ్రగ్స్ సరఫరా నెట్‌వర్క్ వెనుక ఉన్న వారి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. మరో ఘటనలో శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులోనూ పెద్ద ఎత్తున మత్తు పదార్థాలు దొరికాయి. బ్యాంకాక్ నుంచి ఎయిర్ ఆసియా విమానంలో వచ్చిన ఒక ప్రయాణికుడి వద్ద ఏకంగా 6.15 కిలోల హైడ్రోఫోనిక్ గంజాయిని డీఆర్ఐ అధికారులు గుర్తించి సీజ్ చేశారు. ఈ డ్రగ్స్ విలువ సుమారు రూ.2.15 కోట్లుగా ఉంటుందని అంచనా వేశారు.



ఈ మత్తు పదార్థాలను 16 సీల్డ్ ప్యాకెట్లలో పెట్టి విదేశాల నుంచి తీసుకువస్తుండగా తనిఖీలు చేపట్టిన డీఆర్ఐ అధికారులు సీజ్ చేశారు. ఆ ప్రయాణికుడి తీరుపై అనుమానం వచ్చిన డీఆర్ఐ అధికారులు అతడిని తనిఖీ చేయగా మత్తు పదార్థాలు దొరికాయి. దీంతో ఆ ప్రయాణికుడిని అరెస్ట్ చేసిన అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విదేశాల నుంచి హైదరాబాద్‌లోకి భారీగా డ్రగ్స్ వస్తున్న నేపథ్యంలో రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఎయిర్‌పోర్టులో మరింత ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు.

## ప్రతి హిందూ కుటుంబంలో
# నలుగురు పిల్లని కనాలి
### శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్‌లో శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామిని తెలంగాణకు చెందిన పలువురు అడ్వకేట్లు మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా స్వామిజీ ప్రస్తుత సామాజిక పరిస్థితులపై, ముఖ్యంగా సనాతన ధర్మ పరిరక్షణపై కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశం సనాతన ధర్మానికి పుట్టినిల్లుగా నిలిచిందని, ఈ ధర్మాన్ని కాపాడటం ప్రతి హిందువు బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. దేశంలో హిందువుల జనాభా క్రమంగా తగ్గుముఖం పట్టడం ఆందోళనకరమని పేర్కొన్న స్వామిజీ, సమాజం భవిష్యత్తు దృష్ట్యా కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో హిందూ కుటుంబాలు కనీసం నలుగురు పిల్లలను కనాలని సూచిస్తూ, హిందుత్వాన్ని పరిరక్షించేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. హిందూ విలువలు, సంస్కృతి, సంప్రదాయాలను తరతరాలకు అందించడంలో కుటుంబాల పాత్ర అత్యంత కీలకమని ఆయన వివరించారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలను స్వాగతించిన స్వామిజీ, హిందూ ధర్మ పరిరక్షణకు ప్రభుత్వం ముందుకు రావడం ఆనందదాయకమని అభిప్రాయపడ్డారు. ధర్మం, సంప్రదాయాల పరిరక్షణలో ప్రభుత్వంతో పాటు ప్రజల పాత్ర కూడా సమానంగా ఉండాలని ఆయన అన్నారు. కేవలం ప్రభుత్వంపై ఆధారపడకుండా, ప్రతి హిందువు తన బాధ్యతను గుర్తించి ముందడుగు వేయాలని సూచించారు. హిందూ ఆలయాల అభివృద్ధి విషయంలో స్వామిజీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాకుండా, సంస్కృతి, ఆధ్యాత్మికతకు కేంద్రాలుగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. తమ పరిధిలో ఉన్న దేవాలయాలను హిందువులే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజూ ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించడం, శుభ్రత పాటించడం, అవసరమైన సదుపాయాల కోసం చందాలు సమీకరించడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఐక్యత పెంపొందించుకోవడం ద్వారా మాత్రమే హిందుత్వం బలపడుతుందని స్వామిజీ అన్నారు. విభజనలు, విభేదాలు పక్కనపెట్టి, ఒకే ధర్మం కింద అందరూ ఏకమవ్వాలని సూచించారు. యువత ప్రత్యేకంగా ముందుకు వచ్చి ధర్మ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న అడ్వకేట్లు స్వామిజీ సూచనలను స్వాగతిస్తూ, సమాజంలో అవగాహన పెంచేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. మొత్తంగా ఈ భేటీ సనాతన ధర్మ పరిరక్షణపై చర్చలకు వేదికగా మారింది.

## వేసవి సెలవుల్లో ఊరికి వెళ్తున్నారా
# అయితే జాగ్రత్తలు తప్పనిసరి
### సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్‌సూచనలు



గజ్వేల్ (ప్రశ్న న్యూస్)వేసవి సెలవుల నేపథ్యంలో ప్రజలు స్వగ్రామాలకు, విహారయాత్రలకు వెళ్లే సమయంలో భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ సూచించారు. ఈ సమయంలో ఖాళీ ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.

**ఇంటి భద్రత కోసం సూచనలు:** ఇంటికి తాళం వేసి వెళ్లేటప్పుడు నగదు, బంగారం, విలువైన వస్తువులను ఇంట్లో ఉంచవద్దు బ్యాంక్ లాకర్లలో భద్రపరచడం మంచిది సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, మొబైల్‌తో కనెక్ట్ చేసుకోవాలి నమ్మకమైన పొరుగువారు/బంధువులకు సమాచారం ఇచ్చి ఇంటిపై నిఘా ఉంచించాలి

**అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే:** వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి

**పిల్లల భద్రతపై హెచ్చరిక:** చెరువులు, కుంటలు, కాలువల వద్ద ఈతకు వెళ్లడం ప్రమాదకరం లోతు తెలియని నీటిలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది పిల్లలను ఒంటరిగా నీటి ప్రాంతాలకు పంపకూడదు ఎప్పుడూ పెద్దల పర్యవేక్షణలోనే ఉండేలా చూడాలి

**వేసవి జాగ్రత్తలు:** ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే సమయంలో బయటకు వెళ్లడం తగ్గించాలి తగినంత నీరు తీసుకోవాలి

ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే చోరీలు, ప్రమాదాలను నివారించవచ్చని పోలీసులు స్పష్టం చేశారు.

## వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన
# ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి అన్నారు మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అక్కారం, శ్రీగిరి పల్లి, సింగాటం, జాలిగామ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రం స్థానిక సర్పంచ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని కోరారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాళ్ల సునీత ఆంజనేయులు గౌడ్, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు,కార్యదర్శి మమత, మరియు కృష్ణ లీల, సులోచన, రాజు,కిషన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆత్మ కమిటీ డైరెక్టర్లు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కీసరలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- టీపీఎస్ అధికారిణి స్రవంతిపై విమర్శల వర్షం.. ఆఫీసులో ఉండరు, ఫోన్ ఎత్తరు
- కళ్లముందే అక్రమ నిర్మాణం జరుగుతున్నా.. డిప్యూటీ కమిషనర్ మౌనం ఎందుకు.?
- నిబంధనల అమలులో విఫలమైన యంత్రాంగం, అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారా.?





కీసర (ప్రశ్న న్యూస్) కీసర సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. నిబంధనలకు తిలోదకాలిచ్చి, ఎటువంటి అనుమతులు లేకుండానే అక్రమ షెడ్ల నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం అక్రమార్కులకు వరంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. కీసర నుంచి ఈసీఐఎల్ వెళ్లే ప్రధాన రహదారిలో, ఔటర్ రింగ్ రోడ్డు పక్కనే ఒక భారీ అక్రమ షెడ్డు నిర్మాణం యథేచ్ఛగా కొనసాగుతోంది. ఎటువంటి అనుమతులు లేకున్నా, నిబంధనలను బేఖాతరు చేస్తూ సదరు నిర్మాణదారుడు పనులు సాగిస్తున్నాడు. "ఎవరు ఏం చేసుకున్నా మాకు సంబంధం లేదు, నేను ఇంతే" అనే రీతిలో సదరు వ్యక్తి వ్యవహరిస్తుండటం గమనార్హం. ఈ అక్రమ నిర్మాణంపై స్థానిక ప్రజలు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. సంబంధిత టౌన్ ప్లానింగ్ సెక్షన్ ( టి పి ఎస్ ) అధికారిణి స్రవంతికి, అలాగే డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదులు చేసినా వారు కనీసం క్షేత్రస్థాయిలో పరిశీలన కూడా చేయలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా టీపీఎస్ స్రవంతి తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆమె ఆఫీసులో అందుబాటులో ఉండరని, పోనీ ఫోన్ చేసినా స్పందించరని ప్రజలు వాపోతున్నారు. గతంలో కూడా ఆమెపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చినట్లు స్థానికులు గుర్తు చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు మౌనం వహించడం వెనుక మామూళ్లు భారీగా చేతులు మారాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రధాన రహదారి పక్కనే ఇంతలా అక్రమ నిర్మాణం జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, విచారణ చేపట్టి ఆ అక్రమ షెడ్డును తొలగించాలని, అలాగే విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## చెత్త సేకరణ వాహనాలను
# వెంటనే మరమ్మతు చేయాలి
### - టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి




గజ్వేల్( ప్రశ్న న్యూస్ ) సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో చెత్త సేకరణ వాహనాలు కొన్ని నిరుపయోగంగా ఉన్నాయి వాటిని కొంత మంది కౌన్సిలర్స్ తో కలిసి పరిశీలించిన టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలో చెత్త సేకరణ వాహనాలు కొన్ని చిన్న చిన్న రిపేర్లకు పరిమితమయ్యాయని వాటిని వెంటనే మరమ్మతు చేసి వాడుకలోకి తీసుకురావాలని కోరారు, మున్సిపాలిటీలో అక్కరకు రాని వాటికి ఖర్చులు ఏదేచ్ఛగా చేస్తూ నిత్యం అవసరం ఉండేవాటిని పక్కన పెట్టడం భావ్యం కాదని మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అత్తెల్లి శ్రీనివాస్, మామిడి శ్రీధర్, కాముని మురళి, రొట్టెల శ్రీనివాస్,నాయకులు మన్నె వెంకటేశం, నక్క రాములు గౌడ్, గుంటుకు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ రాజేందర్ కు ఆహ్వానం



గజ్వేల్(ప్రశ్న న్యూస్) వర్గల్ మండల కేంద్రంలోని పురాతన శ్రీ వేణుగోపాల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 29వ తేదీ బుధవారం ఆరంభం కానుండగా, మంగళవారం ఎంపీ ఈటల రాజేందర్ కు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మురళీధరాచార్యులు, కమిటీ సభ్యులు టేకులపల్లి రాశీరెడ్డి, టేకులపల్లి బాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పెట్రోల్ బంకులను రెండవ రోజు ఆకస్మిక తనిఖీలు
## నిర్వహించిన జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు

ప్రకాశం జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలపై ప్రజల్లో నెలకొన్న సందేహాలను తొలగించేందుకు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, అద్దంకి పట్టణంలోని వివిఎస్‌ఆర్ పెట్రోల్ బంకులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా బంక్లలో ఉన్న ఇంధన నిల్వలు, సరఫరా పరిస్థితులు, విక్రయ విధానాలపై అక్కడ ఉన్న సిబ్బందితో మాట్లాడి, పెట్రోల్, డీజిల్ సరఫరా సక్రమంగా కొనసాగించాలని సూచించారు. ఎటువంటి అంతరాయం లేకుండా వినియోగదారులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అలాగే బంకు నిర్వాహకులు ఇంధనాన్ని కేవలం వాహనాలకు మాత్రమే నింపాలని, క్యాన్లలో నింపరాదని ఆదేశించారు. క్యాన్లలో నింపడం వలన బ్లాక్ మార్కెట్కు తరలించే అవకాశం ఉందని, అందువల్ల ఈ విధానాన్ని కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఇంధన నిల్వలు, పంపిణీ విధానాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ, జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. ఇంధన సరఫరాలో ఎటువంటి అంతరాయం లేదని స్పష్టం చేశారు. ఇంధన పంపిణీలో అక్రమాలు జరగకుండా మరియు శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రతి పెట్రోల్ బంకు వద్ద పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో పెట్రోల్, డీజిల్ కొరతపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పుకార్లు ప్రజల్లో ఆందోళనలకు దారి తీసే అవకాశం ఉన్నందున వాటిని నమ్మకూడదని, షేర్ చేయవద్దని సూచించారు. అదనంగా, ప్రజలు డీజిల్ పెట్రోలు కొనుగోళ్లు చేయకుండా కేవలం అవసరమైన మేరకు మాత్రమే ఇంధనం కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అధికంగా ఇంధనం నిల్వ చేయడం లేదా తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడం చట్టపరమైన చర్యలు తప్పమన్నారు. జిల్లా ఎస్పీ వెంట దర్శి డిఎస్పి బాలమురళీకృష్ణ, ఎస్బి సిఐ శ్రీనివాసరావు, అద్దంకి సీఐ సుబ్బరాజు మరియు సిబ్బంది ఉన్నారు.

# చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం
### మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) రైతుల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేస్తుండగా, వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు సేకరిస్తామని వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్ స్పష్టం చేశారు. మంగళవారం వర్గల్ మండల కేంద్రంలో సర్పంచ్ జయభారతి, పిఎసిఎస్ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డి, సీఈఓ జితేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డితో కలసి ఆమె ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అయితే వరి ధాన్యాన్ని నిబంధనలతోపాటు ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తేవాలని సూచించారు. ముఖ్యంగా ఈదురు గాలులు, వడగండ్లతో కూడిన వర్షం పడే అవకాశం ఉన్నందున అన్నదాతలు తగు జాగ్రత్త తీసుకోవాలని కోరారు. అవసరమైన ప్రతిచోట ప్రభుత్వం దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుండగా, వాటిని అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే సన్నధాన్యానికి ప్రభుత్వం రూ 500 బోనస్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. మధ్య దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి రైతులు ఆర్థికంగా ప్రయోజనం పొందాలని వివరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు నాగరాజు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ మెంబర్లు, నేతలు పొన్నాల నర్సారెడ్డి, అరవింద్ రెడ్డి, పాషా, పరశురాం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల హామీని
# నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి
### జిపిపి డిపో వద్ద కార్మికుల సంబురాలు
### హాజరైన డిసిసి అధ్యక్షులు తూశీకుంట అంక్షారెడ్డి




గజ్వేల్( ప్రశ్న న్యూస్ )అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చినట్లు సిద్దిపేట డిసిసి అధ్యక్షులు తూశీకుంట అంక్షారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని జిపిపి డిపో వద్ద కార్మికులు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆందోళన చేసిన ఆర్టీసీ కార్మికులకు తీవ్ర అన్యాయం జరగగా, కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి వెంటనే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు, జూన్ 2 వ తేదీన విలీన ప్రకటన చేస్తామని ప్రకటించి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నట్లు గుర్తు చేశారు. అంతేకాకుండా ఆర్టీసీలో కార్మిక సంఘాల ఎన్నికలకు అంగీకారం తెలపడంతో పాటు 10 శాతం ఫిట్మెంట్ ఇవ్వడానికి సన్నద్ధత ప్రకటించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఆర్టీసీ కార్మికుల 31 డిమాండ్లలో 28 డిమాండ్లకు ఏకకాలంలో పరిష్కారం లభించగా, కార్మికుల కుటుంబాల నుండి సంతోషం వ్యక్తమవుతోందని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పెద్దిరెడ్డి, అశోక్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు షరీఫ్, పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, నేతలు జహీర్, గుంటూకు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్, యాదగిరి, మహేష్ యాదవ్, అశోక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్స్‌ను రికవరీ చేసిన రైల్వే పోలీసులు

**సికింద్రాబాద్** ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా నమోదు చేయడం, సంబంధిత పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయడంతో పాటు బ్యాంక్ అకౌంట్ల లావాదేవీల నిలుపుదల చేయించుకోవాలని ప్రభుత్వ రైల్వే డీఎస్పీ ఎస్ ఎన్ జావెద్ ప్రజలకు తెలిపారు.సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి స్వాదీనం చేసుకున్న సుమారు 150సెల్ ఫోన్ లను ఈ రోజు సికింద్రాబాద్ జీఆర్పీ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఇన్ స్పెక్టర్ సాయి ఈశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో వాటి యజమానులకు డీఎస్పీ చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రైళ్లలో ప్రయాణం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రయాణికులకు సూచించారు.

చిన్న అజాగ్రత్త వహించినా విలువైన వస్తువులు, సెల్ ఫోన్ లు పోగొట్టుకొని బాధపడాల్సి వస్తుందని అన్నారు. చిన్న పిల్లలతో కలసి ప్రయాణం చేసేటప్పుడు తక్కువ లగేజీ ఉండే విదంగా చూసుకోవాలని, విలువైన వస్తువులు వెంట తీసుకు పోకపోవడమే మంచిదని, సెల్ ఫోన్ లు ఛార్జింగ్ పెట్టినప్పుడు తగిన జాగ్రత్తలు వహించాలని, మరుగుదొడ్డికి వెళ్లెప్పుడు కుటుంబ సభ్యులకు లేదా సహచర ప్రయాణికులకు చెప్పి వెళ్లాలని వివరించారు. సెల్ ఫోన్ లను రికవరీ చేయడంలో సీఈఐఆర్ పోర్టల్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. 2023 ఏప్రిల్ లో అందుబాటులోకి వచ్చిన ఈ పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు సుమారు 1600సెల్ ఫోన్ లు రికవరీ చేసినట్లు పేర్కొన్నారు.

## సెల్ఫ్ ఎన్యూమరేషన్‌లో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) జిల్లా వ్యాప్తంగా ఆదివారం నుండి జనగణన డిజిటల్ నమోదు కార్యక్రమం ప్రారంభమైన సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కలెక్టలోని కలెక్టర్ ఛాంబర్ లో సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానంలో స్వయంగా తన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా స్వయంగా వివరాలు నమోదు చేసుకోవడం వల్ల ప్రజల సమయం ఆదా అవుతుందని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు.మే 11వ తేదీ నుండి ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ఆ సమయంలో ముందుగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసిన వారు నమోదు సమయంలో పొందిన ఐడి నంబర్ తెలియచేయాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యూమ రేషన్ చేసిన ప్రతి ఒక్కరూ ఐడి నంబర్‌ను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని తెలిపారు.జిల్లా ప్రజలు అందరూ బాధ్యతతో పాల్గొని జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావుపేట్‌లో పోషణ్ పాక్వాడ్ గ్రాడ్యుయేషన్ వేడుకలు




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) వెంకట్రావుపేట్ అంగన్వాడి కేంద్రంలో ఉప సర్పంచ్ రామాంజనేయులు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న ఆహారాన్ని చిన్నారులు లు బాలింత లు సద్వినియోగం చేసుకోవాలని, పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుంది. గర్భిణీలు బాలింతలు అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించడం జరిగింది. అనంతరం చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామాంజనే యులు వార్డు మెంబర్లు దొంతుల రాజు అనసూజ, నీలం లక్ష్మి సెక్రటరీ ఇట్యా నాయక్ అంగన్వాడి టీచర్ నాగరాణి ఆయా మల్లమ్మ చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ సాధించిన రైతు కూలీ బిడ్డ రామగిరి శేఖర్



**తార్నాక(ప్రశ్న న్యూస్)** మంచిర్యాల జిల్లాలోని మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామంలోని రైతు కూలీ కుటుంబానికి చెందిన రామగిరి లింగయ్య - రత్న ల పెద్దకొడుకు శేఖర్ తల్లితండ్రుల కష్టాన్ని చూసి చలించి ఉన్నత చదువులకోసం సారంగపల్లి ఊరు నుంచి హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ వరకు చేరుకొని బిజినెస్ మేనేజ్మెంట్లో పీఎచ్డి సీటుని సాధించి, ప్రొఫెసర్ డా.ఆర్.వెంకటేశ్వర్ రావు పర్యవేక్షణలో ది రోల్ ఆఫ్ కన్స్యూమర్ డ్యూరబుల్ ఫైనాన్స్ ఇన్ ఎలక్ట్రానిక్స్ రిటైల్ ఇన్ హైదరాబాద్ అనే అంశంపై పరిశోధన పూర్తి చేసుకొని డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా డా. రామగిరి శేఖర్ కు పలువురు ప్రొఫెసర్లు, విద్యార్థులు అభినందనలు తెలిపారు. 100 సంవత్సరాల చరిత్ర గల ఉస్మానియా యూనివర్సిటీలో పీఎచ్డి పరిశోధన పూర్తి చేసుకొని డాక్టరేట్ పట్టా పొందడం ఎంతో సంతోషకరమని శేఖర్ తెలిపారు. పీఎచ్డి పరిశోధనలో మార్గదర్శకులు ప్రొఫెసర్ డా.ఆర్.వెంకటేశ్వర్లు ప్రోత్సహించి పరిశోధన దిగ్విజయంగా పూర్తి చేయటానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## పిహెచ్ సి సబ్ సెంటర్‌లో సమస్యలు తీర్చండి: డాక్టర్ విజయరాణి



**కాప్రా (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే నివాసం లో అయోధ్యనగర్ పిహెచ్ సి సబ్‌సెంటర్ వైద్యాధికారి డా. విజయరాణి కలిసి, సబ్‌సెంటర్‌లో నెలకొన్న సమస్యలను వివరించారు.అయోధ్యనగర్ సబ్‌సెంటర్‌లో తాగునీరు, మరుగుదొడ్లు వంటి ప్రాథమిక సౌకర్యాల కొరతతో పాటు, చాలా చిన్న గది కారణంగా రోగులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా టీకాలు వేయించుకునేందుకు వచ్చే చిన్నపిల్లలు తీవ్ర అసౌకర్యాలను ఎదుర్కొంటున్నారని చెప్పారు.అదేవిధంగా, సమీపంలోని పానీయాల దుకాణం వల్ల రాత్రివేళల్లో గోడల వద్ద చెత్త, బాటిళ్లు వేయడం జరుగుతోందని, వర్షాకాలంలో గదిలో నీటి లీకేజీ సమస్య ఉందని వివరించారు. పక్కనే భోజనం చేసే వారు ప్లేట్లు గోడలకు విసరడం వల్ల పరిశుభ్రత దెబ్బతింటోందని తెలిపారు.ఈ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

## ఇదిస్పెషల్ ఇంట్రెస్ట్ ఆన్ టీఆర్ఎస్

**హైదరాబాద్** సిట్ అధికారులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చాను. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ వల్ల ఒరిగేదేమీ లేదని యుగతులసి ఫౌండేషన్ చైర్మన్ శివకుమార్ వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు అయన సిట్ విచారణకు హాజరయ్యారు. శివకుమార్ మాట్లాడుతూ మునుగోడు ఎన్నికల సమయంలో నా ఫోన్ టాప్ అయిందని అధికారులు చెప్పారు. మునుగోడు ఎన్నికల్లో నేను పోటీ చేశాను.. నాకు కేంద్ర ఎన్నికల సంఘం రోలర్ గుర్తు కేటాయించారు. గుర్తు ఎవరికి ప్రయోజనం చేకూర్చలా ఉంది అని తెలుసుకోవడానికి నా ఫోన్ ట్యాప్ చేశారు. ఆ సమయంలోనే అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు ఆయన టీం నా ఫోన్ టాప్ చేశారు. సిట్ అధికారులు విచారణలో కొన్ని ఆధారాలు చూపించారు... సిట్ వద్ద కూడా పూర్తి డేటా లేదు. కేవలం 15 రోజులకు సంబంధించిన డేటా మాత్రమే సిట్ అధికారుల వద్ద ఉంది. మునుగోడు ఎన్నికల సమయంలో అధికారులు అత్యుత్సాహంతో నా ఫోన్ టాప్ చేశారు..సిట్ వద్ద ఉన్న డేటా వల్ల ఒరిగే ప్రయోజనం శూన్యం. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం కాదు.. ఇదిస్పెషల్ ఇంట్రెస్ట్ ఆన్ టీఆర్ఎస్ లాగా ఉంది. ఆనాడు తప్పు చేసింది పోలీసులే.. ఇప్పుడు విచారణ చేస్తుంది కూడా పోలీసులే అని అన్నారు.

### ఎక్కడికక్కడే ప్రజాసమస్యలకు

# సత్వర పరిష్కారం

**- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**

**- 47 మంది అర్జీలు సమర్పణ**



**రెడ్డిగూడెం,**ప్రజల వద్దకు పాలనను చేర్చి, ఎక్కడికక్కడే సమస్యలను పరిష్కరించేలా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. రెడ్డిగూడెంలోని మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బారులో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పాల్గొన్నారు. నిర్విరామంగా వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలను ఓపికగా విని వారి సమస్యల పరిష్కారం కోసం ఆదేశించారు. 47 మంది అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. అధికారులు ఎక్కడా నిర్లక్ష్యంగా ఉండకూడదన్నారు. ప్రజా సమస్యలకు నాణ్యమైన పరిష్కారాన్ని చూపించాలన్నారు.
ఒకవేళ సమస్య పరిష్కారం కానీ పక్షంలో ఎందుకు పరిష్కారం కావడం లేదు దానికి సంబంధించిన విషయాలను కూడా ప్రజలకు తెలియజేయాలన్నారు.ప్రభుత్వ అధికార యంత్రాంగం ఎక్కడికక్కడ బాధ్యతతో పని చేయాలన్నారు. సమస్యల మూలాలను గుర్తించి శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలన్నారు.ప్రజాదర్బారులో పోలీసు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యుత్తు, రహదారుల అభివృద్ధి, వివిధ శాఖలకు సంభందించిన సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలపై ప్రజలు ఆర్జీలు సమర్పించారు.

### సంక్షేమ పథకాల ప్రచారంలో

# సమాచార శాఖను తీర్చిదిద్దాలి

**హైదరాబాద్,** : ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాలంటే సమాచార పౌర సంబంధాల శాఖ తన ప్రచార శైలిని మరింత ఆధునీకరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నారగౌని పురుషోత్తం అన్నారు. ఐఅండ్ పీఆర్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ముకుంద రెడ్డిని మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో టీఎస్జేయూ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసింది.ఈ సందర్భంగా నారగౌని పురుషోత్తం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సమాచార శాఖది కీలక పాత్ర అని నొక్కి చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను జోడించి, ప్రచార విభాగాలను బలోపేతం చేయడం ద్వారా పథకాల లబ్ధిని ప్రజలకు మరింత చేరువ చేయవచ్చని ఆయన ఆకాంక్షించారు. అనుభవజ్ఞులైన ముకుంద రెడ్డి నేతృత్వంలో శాఖ కొత్త పుంతలు తొక్కుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.అదేవిధంగా జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారంపై కూడా కమిషనర్ సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ముత్యం ముఖేష్ గౌడ్ తదితరులు పాల్గొని కమిషనర్‌ను ఘనంగా సన్మానించారు.

## హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పుంజుకుంటోంది

**- క్రెడాయ్ అధ్యక్షుడు జైదీప్ రెడ్డి**

**హైదరాబాద్** నగరంలో రియల్ ఎస్టేట్ పుంజుకుంటోందని తెలంగాణ క్రెడాయ్ అధ్యక్షుడు జైదీప్ రెడ్డి అన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ లోని ఎంపీ ఎమ్మెల్యే కాలనీ కల్చరల్ సెంటర్ లో సైబరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ రెండవ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్డర్లు వినియోగదారులకు సమయానికి అనుగుణంగా నివాసాలను అందించాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టబోయే పలు ప్రాజెక్టుల చుట్టూ రియల్ ఎస్టేట్ ఇంకా పెరుగుతుందని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సైబరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడిగా ఉప్పలపాటి ఉదయ్ శేఖర్, ప్రధాన కార్యదర్శిగా అరవింద్ ఘోష్, ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడిగా విశ్వనాథరెడ్డి, కోశాధికారిగా ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా జి. వెంకటరమణ, సంయుక్త కార్యదర్శిగా లక్ష్మణ్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రవిశంకర్ నియమితులయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఉదయ్ శేఖర్ మాట్లాడుతూ బిల్డర్ల సమస్యలు పరిష్కరించడంతోపాటు నిర్మాణారంగ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్ కన్స్ట్రక్షన్స్ ప్రతినిధి సునీల్ చంద్రా రెడ్డి , ఆరా మస్తాన్, సీవి వంశీ తదితరులు పాల్గొన్నారు.

### కొత్తకోట సింగిల్ విండో చైర్మన్‌గా

# కల్లూరు దుగ్గి రెడ్డి



**పోరుమామిళ్ల ( కలసపాడు)** బద్వేల్ నియోజకవర్గం కలసపాడు మండలంలోని కొత్తకోట సింగిల్ విండో చైర్మన్ గా మహానందిపల్లె కు చెందిన యువ నాయకుడు కల్లూరు దుగ్గిరెడ్డిని ఇటీవల నియమించడం జరిగినది . ఈరోజు ఆయన బాధ్యతలు సంబంధిత అధికారి చే బాధితుల స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము నా మీద ఉంచిన బాధ్యతలను సక్రమంగా పట్టుదలతో నెరవేస్తున్నానని చెప్పారు ఈ సింగిల్ విండో పరిధిలోని రైతులకు పంట రుణాలు దీర్ఘకాలిక రుణాలు వచ్చేలా కృషి చేసి వారందరూ అభివృద్ధికి పాటుపడతాను. చిన్న వయసులోనే మండల స్థాయి పదవి వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ ఇంకా ఎన్నో ఉన్నత పదవులు పొందాలని ఆయన శ్రేయోభిలాషులు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో కల్లూరు దుగ్గిరెడ్డి మండల టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం: హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్




**కరీంనగర్** మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాల వారిగా పెండింగ్ పనులు,అభివృద్ధి కార్యక్రమాలు తీసుకోవాల్సిన కార్యాచరణ పై సమీక్ష ప్రత్యేక కమిటీల ఏర్పాటు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షుడు దొంత సుధాకర్,మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్, మాజీ సింగిల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి,ఇతర ముఖ్య నేతలు.గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు పెండింగ్ పనులు త్వరగా పూర్తి కావాలి.బూత్ లెవెల్ ఏజెంట్ లు నియమించి సర్ లో ఓట్ల తొలగింపు విషయంలో జాగ్రత్తగా ఉండాలి.ప్రభుత్వ స్కూల్ అడ్మిషన్ ల సంఖ్య పెంచాలి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి.గ్రామాల్లో వచ్చే వర్షాకాలంలో ప్లాంటేషన్ చేయాలి ప్రత్యేక కమిటీ.ధాన్యం కొనుగోలు లో సమస్యలు రాకుండా ఐదు మంది రైతులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలిగ్రామాల్లో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలీ హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయాలి.ఒక్కో మండలానికి ఒక్కో మెడికల్ కాలేజీ దత్తత తీసుకున్నాయి ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేస్తున్నారు.మండలంలో రోడ్లు,బ్రిడ్జి కు సంక్షన్ అయి పనులు ప్రారంభం కానివి ప్రారంభం అయ్యేలా చూడాలిమండల కార్యవర్గం పునర్వ్యవస్థీకరణ చేస్తాం గ్రామాల్లో పార్టీ క్యాడర్ బలోపేతం చేయాలి.నన్ను గెలిపిస్తే హుస్నాబాద్ నియోజకవర్గం అంటే గౌరవం పెంచుత అని చెప్పా గౌరవాన్ని పెంచేలా చేస్తున్న.ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి.

## తెలంగాణ మోడల్ స్కూల్లో మాదకద్రవ్యాల వినియోగం పై అవగాహన కల్పించిన కలెక్టర్ కె. హైమావతి



**మిరుదొడ్డి** మండలకేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 99 రోజుల కార్యాచరణ ప్రక్రియ ఈ వారం మిషన్ వాత్సల్య పథకం లో భాగంగా మాదకద్రవ్యాల వినియోగం అరికట్టడం, సైబర్ నేరాలు, కిషోర బాలికల గర్భధారణ సమస్యలపైన నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి శారద, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, సిడిపిఓ రాము, ఏంఈఓ, తహసీల్దార్, ఏంపిడిఓ, మెడల్ స్కూల్ ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు, స్నేహ సంఘాలు ప్రతినిధులు, స్థానిక కిషోర బాలికల తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియ లో ఈ వారం పిల్లల భద్రత, నో డ్రగ్స్ ప్రచారం పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కిశోర వయసు అనేది మంచి చెడు తెలియని వయస్సు మీది. ఎవరు చెప్పింది నమ్మాలి, ఎలా సమాజం లో మెలగాలి, భద్రత సమస్య వస్తె ఎలా ఎదుర్కోవాలి అనే ప్రతి అంశం గూర్చి ఈ కార్యక్రమం ద్వారా క్లుప్తంగా అధికారులు వివరిస్తారు.ఈ వయసులో చదువుకోవడం అనేదే మీ యొక్క విధిగా భావించాలని, మీ జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలంటే చదువు అనేది ఒక కాన్ఫిడెంట్ ఇస్తుందనీ తెలిపారు.మహిళ సమాజం అనేది చాలా పరిమితంగా ఉంటుందని కుటుంబానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని బయట స్నేహాలు ఎక్కువగా ఉండకూడదని తెలిపారు.ప్రవేట్ విద్యాసంస్థలు లో వెళ్ళి చదువు, ఆరోగ్యం లో ఇబ్బందులు పడిన వారు చాలా మంది ఉన్నారు. అందుకే ప్రభుత్వం అనేక విద్యా సంస్థల ద్వారా మంచి విద్యను అందిస్తుంది. ముందుగా చదువులో ఎక్కడ ఏ సబ్జెక్ట్ లో మనం విక్ ఉన్నామో ఉన్నామో మీకుమీరు తెలుసుకోవాలి. ముందు విక్ ఉన్న సబ్జెక్ట్ కి ఎక్కువ సమయం కేటాయించి చదివితే సబ్జెక్ట్ పైన గ్రిప్ వస్తుందని తెలిపారు.కెరీర్ గైడెన్స్ ప్రతి ఒక్కరికీ అవసరం. చదువు మాత్రమే కాకుండా ఏ రంగంలో ఎంచుకున్న దాంట్లో ఉన్నతంగా ఎదగాలని, చేసే పని అంత నిబద్ధతో చెయ్యాలని ఎక్కడ కూడా నిరాశ పడకుండా వృద్ధిలోకి రావాలని సూచించారు. దేవుడు ఇచ్చిన ఈ జీవితంలో 10 మందికి ఆదర్శంగా నిలిచేలా మన ఎదుగుదల ఉండాలని తెలిపారు.ప్రతి ఒక్కరు ఓడిపోవడం అనేది విజయానికి గట్టి పునాది వంటిదనీ ఒక దారి మూసుకుపోయింది అంటే 10 దారులు తెరుచుకుంటాయని సూచించారు. డిగ్రీ లో ఫెయిల్ అయిన వాళ్ళు కూడా గొప్ప గొప్ప వాళ్ళు అయినా వాళ్ళు చాలా మంది ఉన్నారు.డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం గురించి అందరూ తెలుసుకోవాలి. కష్టంలో పెరిగి, చదువుకొని శాస్త్రవేత్తగా ఎదిగే మిసైల్ కనిపెట్టి దేశ అత్యున్నత పదవి రాష్ట్రపతి పదవి నిర్వర్తించారు.చిన్న చిన్న సమస్యలకు క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోవద్దని ప్రేమలు, సోషల్ మీడియా జోలికి వెళ్లకుండా మీకు చదువు ఒక్కటే మీకున్న పని చదివే మిమ్మల్ని ఉన్నత స్థాయిలో తీసుకెళ్తుందని సమయాన్ని వృధా చేయవద్దని మీ కుటుంబం సభ్యులను ఉపాధ్యాయులను గౌరవించాలనీ తెలిపారు.ఆరోగ్యం, చదువు, భద్రత ఇలా అన్ని అంశాలపైన అధికారులు అవగాహన కల్పిస్తారని తెలిపారు. సమాజం లో గుడ్, బ్యాడ్ టచ్ లు డ్రగ్స్ బారిన, చెడు వ్యసనాల బారిన పడి ఎలా జీవితాలు నాశనం అవుతున్నాయని, ఇలాంటి అనర్థాలు ఎదురైతే సంప్రదించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్ నోట్ చేసుకోవాలని తెలిపారు. ఎవరు ఎన్ని చెప్పిన మీ జీవితాన్ని నిర్మించుకుని చదవాల్సింది, ఎదగాల్సింది మీరే అంటూ ఎల్లపుడు పాజిటివ్ ఎనర్జీ రావాలంటే యోగ, ద్యానం లాంటివి మంచి ప్రవర్తన, అలవాట్లతో ఉన్నత శిఖరాలకు చేరాలని తెలిపారు.

# ‘ఆల్ఫా’ మూవీ రివ్యూ!



కన్నడలో రూపొందిన మరో యాక్షన్ థ్రిల్లర్ ‘ఆల్ఫా’. ఈ సినిమాకి ఉపశీర్షిక ‘మెన్ లవ్ వెంజన్స్’. హేమంత్ కుమార్ .. అయానా .. గోపీకా సురేశ్ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమాకి, విజయ్ నాగేంద్ర దర్శకత్వం వహించాడు. రివేంజ్ డ్రామాగా రూపొందిన ఈ సినిమా, ఫిబ్రవరి 20వ తేదీన థియేటర్లకు వచ్చింది. అమెజాన్ ప్రైమ్ లో, ఈ నెల 22వ తేదీ నుంచి కన్నడతో పాటు ఇతర భాషల్లోను అందుబాటులోకి వచ్చింది. శక్తిప్రసాద్ (అచ్యుత్ కుమార్) సిన్సియర్ పోలీస్ ఆఫీసర్. భార్య .. కూతురు ప్రియ .. కొడుకు అర్జున్ (హేమంత్ కుమార్) ఇదే అతని కుటుంబం. అర్జున్ ఐపీఎస్ ఆఫీసర్ కావాలనేది శక్తిప్రసాద్ కోరిక. కానీ ఏదైనా బిజినెస్ చేసుకుంటూ సొంతకాళ్లపై నిలబడాలనేది అర్జున్ ఆశయం. ఆ ప్రయత్నాల్లో ఉండగానే అతనికి ఆకాంక్ష (గోపీకా సురేశ్) పరిచయమవుతుంది. అది కాస్త ప్రేమగా మారుతుంది. ఇక శక్తి ప్రసాద్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న రాధ (అయానా) కూడా అర్జున్ ను ఆరాధిస్తూ ఉంటుంది. అదే సిటీలో మంగళ్ ( రమేశ్ ఇందిర) అతని కొడుకులైన కాళీ .. వాజీ అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతూ ఉంటారు. హైదరాబాద్ లోని బాబీకి డ్రగ్స్ ను చేర్చవలసిన బాధ్యతను వాళ్లకి అప్పగిస్తాడు సుల్తాన్. వాళ్లు ఆ డ్రగ్స్ తీసుకుని వెళు తుండగా, శక్తిప్రసాద్ పట్టుకుంటాడు. కాళీ బృందం పారిపోగా, 500 కోట్ల రూపాయాల విలువైన ఆ డ్రగ్స్ అతని అధీనంలోకి వెళతాయి. తన బిజినెస్ కి అడ్డంకిగా మారిన శక్తిప్రసాద్ ను అంతం చేయడం కోసం ‘బాబీ’ రంగంలోకి దిగుతాడు. అతనికి తోడుగా కాళీ టీమ్ నిలుస్తుంది. తన తండ్రి ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని గ్రహించిన అర్జున్, ఆయనను కాపాడుకోవడం కోసం బరిలోకి దిగుతాడు. బాబీ ఎవరు? ఆయన బారి నుంచి అర్జున్ తన తండ్రిని కాపాడుకోగలుగుతాడా? రాధ – ఆకాంక్షలలో అర్జున్ చేయి అందుకునేదెవరు? అనేది మిగతా కథ. ఒక వైపున సిన్సియర్ పోలీస్ ఆఫీసర్ .. ఆ ప్రొఫెషన్ ను ఇష్టపడని అతని కొడుకు, మరో వైపున మాదకద్రవ్యాలను అక్రమంగా తరలించే బాబీ. ఆయన క్రింద పనిచేస్తూ .. పోలీసులకు దొరక్కుండా తప్పించుకునే కాళీ గ్యాంగ్. ఈ మూడు ట్రాకుల చుట్టూ దర్శకుడు ఈ కథను అల్లుకున్నాడు. ఈ మూడింటినీ కలుపుతూ వెళ్లిన తీరు ఆసక్తికరంగా అనిపిస్తుంది. ముఖ్యమైన పాత్రలుగా తెరపై చాలానే కనిపించినప్పటికీ, హీరో .. విలన్ .. కాళీ పాత్రలను డిజైన్ చేసిన తీరు బాగుంది. తన తండ్రి కోరుకున్నట్టుగా తాను పోలీస్ ఆఫీసర్ కాకపోయినప్పటికీ, ఒకవేళ తాను నిజాయితీ గల పోలీస్ ఆఫీసర్ అయ్యుంటే ఎలా ప్రవర్తించేవాడో అలాగే హీరో పాత్రను డిజైన్ చేసిన విధానం మెప్పిస్తుంది. జీవితంలో ఎప్పటికైనా డబ్బులు లెక్కపెట్టే మిషన్ కొనాలనే కసితో కనిపించే కాళీ పాత్ర భయపెడుతుంది. ఇక డ్రగ్స్ అక్రమ రవాణా ద్వారా కోట్లు సంపాదించాలనే దిశగా సాగే బాబీ ప్రయాణం ఇంట్రెస్టింగా అనిపిస్తుంది. బాబీ పాత్రకి సంబంధించిన సస్పెన్స్ .. ఆ సస్పెన్స్ ను రివీల్ చేసిన విధానం .. ఆ పాత్ర నేపథ్యంలో సాగే డ్రామా కుతూహలాన్ని రేకెత్తిస్తుంది. తన తండ్రిని కాపాడుకునే క్రమంలో హీరో తెలుసుకునే నిజాలు తాలూకు ట్విస్టులు, ఆడియన్స్ ను ఆశ్చర్యచకితలను చేస్తాయి. హీరో హేమంత్ కుమార్ మంచి హైట్ .. పర్సనాలిటీతో ఆకట్టుకున్నాడు. యాక్షన్ సన్నివేశాలలో మరింత రాణించాడు. ఇక విలన్ తో పాటు, కాళీ పాత్రను పోషించిన నటుడు .. అచ్యుత్ కుమార్ నటన ఆకట్టుకుంటుంది. రమేశ్ ఇందిర నటన గురించి ప్రత్యేకంగా చెప్పుకోవలసిన పని లేదు. కాకపోతే ఆయన పాత్రను అంత పవర్ఫుల్ గా డిజైన్ చేయలేదు. అలాగే ఆకాంక్ష పాత్ర విషయంలోను అంతగా శ్రద్ధ పెట్టినట్టుగా కనిపించలేదు. ఇద్దరు హీరోయిన్స్ ఉండటంతో ఆడియన్స్ లవ్ .. రొమాన్స్ పాళ్ల గురించి కాస్త ఎక్కువగానే ఆశలు పెట్టుకుంటారు. కానీ ఆ వైపు నుంచి అంత ఉత్సాహకరమైన సన్నివేశాలేం పడలేదు. ఈ జంటల మధ్య ఫీల్ వర్కౌట్ చేసే పాటలు కూడా ఏమీ లేవు. కాకపోతే ఆ వెలితి తెలియకుండా యాక్షన్ .. ఎమోషన్స్ తో ఈ కథ ముందుకు వెళుతుంది. ట్విస్టులతో కూడిన డ్రామాతో అలా కూర్చోబెట్టేస్తుంది. కథాకథనాలు .. టేకింగ్ పరంగా ఈ సినిమా మంచి మార్కులనే తెచ్చుకుంటుంది. కార్తీక్ ఫొటోగ్రఫీ .. అనూప్ సీలిన్ నేపథ్య సంగీతం ఫరవాలేదు. దీపు ఎస్ కుమార్ ఎడిటింగ్ కూడా బాగానే ఉంది. అనవసరమైన సన్నివేశాలేమీ కనిపించవు. రక్తపాతంతోను .. ట్విస్టులతోను కూడిన యాక్షన్ సినిమాలను ఇష్టపడేవారికి ఈ సినిమా నచ్చే అవకాశాలు ఉన్నాయనే చెప్పాలి.

# ఈ వేసవిలో చలివేంద్రంలాంటి సినిమా



‘గోదావరిలో పడితే బయటకు వచ్చే ఛాన్స్ ఉంటుంది. కానీ మా ‘గోదారి గట్టుపైన’ ప్రేమలో పడితే బయటకు రావడం కష్టం. అంతగా మీరు సినిమాను ఇష్టపడతారు. ఈ వేసవిలో ఈ సినిమా కూల్ వైబ్స్ ఇస్తుంది’ అన్నారు చిత్ర కథానాయకుడు సుమంత్ ప్రభాస్. ఆయన హీరోగా సుభాష్‌చంద్ర దర్శకత్వంలో రూపొందిన ‘గోదారి గట్టుపైన’ చిత్రం మే 8న ప్రేక్షకుల ముందుకురానుంది. నిధి ప్రదీప్ కథానాయిక. సోమవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. రాజు అనే ఆటోడ్రైవర్, అతని ఆటోలో రోజూ ప్రయాణించే ఓ కాలేజీ అమ్మాయి మాయ మధ్య ప్రేమకథ, వారి ప్రయాణంలో ఎదురైన సవాళ్ల నేపథ్యంలో ట్రైలర్ ఆసక్తికరంగా సాగింది.

ఈ సందర్భంగా సుమంత్ ప్రభాస్ మాట్లాడుతూ..తాను పుట్టి పెరిగింది తెలంగాణలో అయినా ఈ సినిమా కోసం కోనసీమ యాసను నేర్చుకున్నానని చెప్పారు. సహజత్వం కలబోసిన అందమైన గ్రామీణ ప్రేమకథగా మెప్పిస్తుందని అన్నారు. ఈ వేసవిలో చలివేంద్రంలాంటి సినిమా ఇదని, రియల్ లొకేషన్స్‌లో షూటింగ్ చేశామని దర్శకుడు సుభాష్‌చంద్ర తెలిపారు. సినిమాలోని చివరి 40 నిమిషాలు భావోద్వేగభరితంగా సాగుతాయని నిర్మాత అభినవ్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్రబృందమంతా పాల్గొన్నారు.

## ‘జన నాయగన్’ రిలీజ్ డేట్‌పై

# కొత్త ట్విస్ట్..

### – ఆ తేదీన విజయ్ ఫైనల్ ఎంట్రీ?



ఇళయ దళపతి విజయ్ హీరోగా, పూజా హెగ్డే హీరోయిన్‌గా దర్శకుడు హెచ్ వినోద్ తెరకెక్కిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం జన నాయగన్. విజయ్ చివరి సినిమాగా భావిస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమా విడుదల విషయంలో ఇప్పటికీ స్పష్టత లేకపోవడం ఆసక్తికరంగా మారింది. సినిమా షూటింగ్, రిలీజ్ ప్లానింగ్ సమయంలో పలు అడ్డంకులు ఎదురైనట్టు సమాచారం. దీంతో అధికారిక రిలీజ్ డేట్ ప్రకటించడంలో ఆలస్యం జరుగుతోంది. అయితే తాజాగా తమిళ సినీ వర్గాల్లో కొత్త రిలీజ్ డేట్ హాట్ టాపిక్‌గా మారింది. మే 8న ఈ సినిమాను గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు టాక్ వినిపిస్తోంది. ఎన్నికల ఫలితాల తర్వాతే సినిమాను విడుదల చేయాలని చిత్ర బృందం భావిస్తున్నట్టు తెలుస్తోంది. అందుకే మే 8 తేదీని టార్గెట్ చేసినట్టు ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇదే సమయంలో మరో స్టార్ హీరో సూర్య నటిస్తున్న ‘కరుప్పు’ సినిమాను మే 15న విడుదల చేయనున్నారనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. దీంతో బాక్సాఫీస్ వద్ద రెండు పెద్ద సినిమాల మధ్య పోటీ ఉండే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక ‘జన నాయగన్’కు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఈ సినిమా రూపొందుతోంది. విజయ్ కెరీర్‌లో కీలకమైన ఈ చిత్రానికి సంబంధించి రిలీజ్ డేట్‌పై నెలకొన్న సస్పెన్స్ అభిమానులను ఉత్కంఠకు గురిచేస్తోంది. మే 8 తేదీ నిజంగానే ఫైనల్ అవుతుందా? లేక మేకర్స్ మరో డేట్‌ను ప్రకటిస్తారా? అన్నది త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఏది ఏమైన ఒక స్టార్ హీరో సినిమా ఇంత డిలే కావడం అందరిని ఆశ్చర్యంలో పడేస్తుంది.



# హిందీ మాట్లాడడం కూడా రాదా..

### – సాయి పల్లవిపై విమర్శలు, అభిమానుల నుంచి కౌంటర్లు

సహజ నటిగా గుర్తింపు తెచ్చుకున్న సాయి పల్లవి తాజాగా సామాజిక మాధ్యమాల్లో విమర్శలకు గురవుతున్నారు. ఆమె నటించిన హిందీ చిత్రం ‘ఏక్ దిన్’ విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ముంబైలో ‘ఏక్ దిన్ కీ మెహఫిల్’ పేరిట సంగీత వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి పల్లవి అతిథులు, మీడియాను ఉద్దేశించి హిందీలో మాట్లాడేందుకు ప్రయత్నించారు. అయితే తనకు హిందీ భాషపై పూర్తిగా పట్టు లేదని ఆమె నిజాయితీగా చెప్పడం ఇప్పుడు వివాదానికి దారితీసింది. ఆమె తడబడుతూ మాట్లాడిన వీడియోలు నెట్టింట వైరల్ కావడంతో, ముఖ్యంగా ఉత్తర భారత ప్రేక్షకుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. ఈ నేపథ్యంలో దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం ‘రామాయణ’లో సాయి పల్లవి సీతాదేవి పాత్రలో నటిస్తున్న విషయం చర్చకు వచ్చింది. కనీసం హిందీ రాని నటిని సీత పాత్రకు ఎలా ఎంపిక చేశారని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ నిర్ణయం సరైనది కాదని, ఇది తప్పు ఎంపిక అంటూ సామాజిక మాధ్యమ వేదికలపై విమర్శలు గుప్పిస్తున్నారు.

అలాగే సినిమాలో సాయి పల్లవి స్వయంగా డబ్బింగ్ చెబుతారా లేదా వేరొకరితో చెప్పిస్తారా అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ విమర్శలకు సాయి పల్లవి అభిమానులు గట్టిగా ప్రతిస్పందిస్తున్నారు. గతంలో కత్రినా కైఫ్, జాక్వెలిన్ వంటి నటీమణులు కూడా హిందీ రాకపోయినా బాలీవుడ్‌లో సక్సెస్ అయ్యారని గుర్తుచేస్తున్నారు. నటన అనేది భాషకు మాత్రమే పరిమితం కాదని, భావోద్వేగాలను వ్యక్తపరచడమే అని వారు అంటున్నారు. గాయకులు అర్థం పూర్తిగా తెలియకపోయినా అనేక భాషల్లో పాటలు పాడినట్లే, నటీనటులు కూడా ఏ భాషలోనైనా అద్భుతంగా నటించగలరని వాదిస్తున్నారు. సినిమా ప్రమోషన్‌లలో మాట్లాడే భాషకు, తెరపై చూపించే నటనకు నేరుగా సంబంధం ఉండదని విశ్లేషకులు కూడా అభిప్రాయపడుతున్నారు. సినిమాలో సాయి పల్లవి తన పాత్రను సమర్థంగా పోషిస్తే చాలని, కేవలం భాష ఆధారంగా విమర్శించడం సరికాదని చెబుతున్నారు. ఇక సాయి పల్లవి నటించిన ‘ఏక్ దిన్’ చిత్రాన్ని అమీర్ ఖాన్ నిర్మించగా, జునైద్ ఖాన్‌తో కలిసి నటించారు. ఈ ప్రేమ కథా చిత్రం మే 1న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# లాయర్ పాత్రలో



కాజల్ అగర్వాల్ లాయర్ పాత్రలో నటిస్తున్న చిత్రం ‘ది ఇండియా స్టోరీ’. చేతన్ డీకే దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సాగర్ బి షిండే నిర్మిస్తున్నారు. జూలై 24న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకురానుంది. పంటసాగులో పురుగు మందుల వినియోగం, పెస్టిసైడ్స్ కంపెనీల కుంభకోణాల నేపథ్యంలో రైతు సమస్యల్ని, సమకాలీన అంశాల్ని చర్చిస్తూ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో వ్యవస్థలోని అవినీతిపై పోరాడే న్యాయవాదిగా కాజల్ అగర్వాల్ కనిపించనుంది. రసాయనాల దుర్వినియోగం కేవలం పర్యావరణ సమస్య కాదని, అది మానవ సంక్షోభానికి దారితీస్తుందని, ఈ సినిమా ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించబోతున్నామని నిర్మాత సాగర్ బి షిండే తెలిపారు. నిజాయితీగా చేసిన ప్రయత్నమిదని, సందేశంతో పాటు వినోదాత్మక అంశాలుంటాయని దర్శకుడు చేతన్ డీకే చెప్పారు. ఈ చిత్రంలో కథానాయకుడిగా శ్రేయస్

# పెద్ది ఐటెం సాంగ్ లీక్..



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం ‘పెద్ది’పై రోజురోజుకు హైప్ పెరుగుతోంది. మొదట ఈ సినిమాను ఏప్రిల్ 30న విడుదల చేయాలని ప్లాన్ చేసినప్పటికీ, కొన్ని కారణాల వల్ల రిలీజ్ వాయిదా పడింది. ఇప్పుడు ఈ చిత్రాన్ని జూన్ 25న విడుదల చేయాలని నిర్ణయించినట్టు దర్శకుడు బుచ్చిబాబు ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో వెల్లడించారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ముఖ్యంగా ఒక మాస్ ఐటెమ్ సాంగ్ చిత్రీకరణ జరుగుతున్న సమయంలో, షూటింగ్ స్పాట్ నుంచి ఓ వీడియో లీక్ కావడం ఆసక్తికరంగా మారింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారి అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. లీక్ అయిన వీడియోలో శృతి హాసన్, రామ్ చరణ్ కలిసి మాస్ స్టెప్పులతో అదరగొడుతున్నట్టు కనిపిస్తున్నారు. చరణ్ తన ఎనర్జీ, స్టైల్‌తో డ్యాన్స్ చేస్తుంటే, శృతి హాసన్ కూడా అతనికి తగ్గట్టే స్టెప్పులు వేస్తూ ఆకట్టుకుంటోంది. ఈ జంటను మళ్లీ తెరపై చూడబోతున్నారనే వార్త అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని పెంచింది. ఎవడు సినిమా తర్వాత రామ్ చరణ్, శృతి హాసన్ జంటగా కనిపించడం ఇదే మొదటిసారి కావడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. దర్శకుడు బుచ్చిబాబు ఈ సినిమాను ఉత్తరాంధ్ర ప్రాంతం నేపథ్యంగా పీరియడ్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ మాస్ లుక్‌లో కనిపించనున్నాడు. కథాపరంగా కూడా ఈ సినిమా విభిన్నంగా ఉండనుందని సమాచారం. చరణ్ ఇందులో కేవలం క్రికెట్ ప్లేయర్‌గా మాత్రమే కాకుండా కుస్తీ ఫైటర్‌గా కూడా కనిపించనున్నాడని టాక్ వినిపిస్తోంది. ఈ అంశం సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. ఇక ఈ ఐటెమ్ సాంగ్‌కు సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ మాస్ బీట్ అందించినట్టు సమాచారం. లీక్ వీడియోలో వినిపిస్తున్న సంగీతం, డ్యాన్స్ మూమెంట్స్ ఇప్పటికే అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ‘పెద్ది’ సినిమా షూటింగ్ నుంచి లీక్ అయిన ఈ వీడియో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వైరల్ అవుతూ, చిత్రంపై అంచనాలను మరింత పెంచుతోంది. విడుదల తేదీ సమీపిస్తున్న కొద్దీ మరిన్ని అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**- సర్పంచ్ కొండ ప్రేమలత రవీందర్.**



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని మండలం విలోచవారం అంగన్వాడీ గ్రామంలో కేంద్రంలో మంగళవారం. పోషణ్ పక్వాడ్ కార్యక్రమాలలో భాగంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు సి డి.పో. పుష్పలత ఈ కార్యక్రమంలో పాల్గొని అంగన్వాడీ టీచర్ కు సలహాలు పిల్లలకు ఎలా పోషణ చేయాలో నేర్పించారు ఆధ్వర్యంలో నిర్వహించగా, గ్రామ ప్రజలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేషన్ డే ఆకట్టుకున్నాయి. అంగన్వాడి కేంద్రంలో ప్రీ-స్కూల్ విద్యను పూర్తిచేసుకున్న చిన్నారులకు గుర్తింపుగా కార్యక్రమం నిర్వహించి, వారికి ప్రోత్సాహం కల్పించారు. అలాగే గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహారం అవసరంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన ఆహారం, పోషకాహార ప్రాముఖ్యత, తల్లి-శిశు ఆరోగ్యం కోసం పాటించాల్సిన సూచనలను వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా గ్రామ మహిళల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించేందుకు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాళ్లు , ఆశవర్కర్ , పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై కౌన్సిలర్

## నీలం రవి వినతి - కలెక్టర్ సత్వర చర్యలు

**- రైస్ మిల్లర్లపై కలెక్టర్ ఆదేశాలు - అదనపు ధాన్యం కోతకు చెక్**



**భీంగల్ (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా,భీంగల్ మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా 9వ వార్డు కౌన్సిలర్ నీలం రవి రైతుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.దొడ్డు వడ్లు జోకడంలో జరుగుతున్న జాప్యం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, అలాగే వడ్లు రైస్ మిల్లులకు తరలించిన తర్వాత క్వింటాల్‌కు రెండు నుంచి మూడు కిలోల వరకు అదనంగా కట్ చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేసినట్లు కౌన్సిలర్ వివరించారు.దీనిపై స్పందించిన కలెక్టర్ వెంటనే డీఎస్ఓ (జిల్లా సరఫరా అధికారి)కు రైస్ మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల సిబ్బంది సకాలంలో దొడ్డు వడ్లు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## విలేకరులపై అక్రమ కేసుల వేటును

# సహించేది లేదు!

**- తెలంగాణ గడ్డపై ఆంధ్ర పోలీసుల పెత్తనమా?**

**- తెలంగాణ విలేకరులపై అక్రమ కేసులు పెడితే సహించేది లేదు**

**- తెలంగాణలో ఆంధ్ర పోలీసుల దౌర్జన్యం ఎందుకు?**

**- ఏ డి జె ఎఫ్, డిజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు**

**- విజయ్ కుమార్ నారమళ్ళ,ఏనుగు మల్లారెడ్డి**





**మంథని( ప్రశ్నన్యూస్)**దతెలంగాణలో విలేకరుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తే సహించే ప్రసక్తే లేదని, అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురిచేయడం,ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని రాష్ట్ర అధ్యక్షులు విజయ్ కుమార్ నారమళ్ళ, ఏనుగు మల్లారెడ్డి తీవ్రస్థాయిలో హెచ్చరించారు. మంగళవారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు.

### ఆంధ్ర పోలీసుల దౌర్జన్యం ఎందుకు?

తెలంగాణ రాష్ట్రం సిద్ధించి దశాబ్దం దాటుతున్నా, ఇంకా ఇక్కడ ఆంధ్ర పోలీసుల పెత్తనం ఏమిటని వారు ప్రశ్నించారు. తెలంగాణ విలేకరులపై ఆంధ్ర పోలీసులు అక్రమ కేసులు బనాయించడం వెనుక ఉన్న కుట్రలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు."తెలంగాణ ఉద్యమంలో విలేకరులు ప్రాణాలకు తెగించి పోరాడారు. దేశవ్యాప్తంగా ఉద్యమ సెగను చాటిచెప్పింది మేమే. అలాంటి విలేకరులనే నేడు అక్రమ కేసులతో వేధించడం అత్యంత దుర్మార్గం."

### - విజయ్ కుమార్ నారమళ్ళ & ఏనుగు మల్లారెడ్డి

నిజాన్ని నొక్కితే నిప్పులా మారుతుంది!?వార్తల్లో ఏదైనా పొరపాట్లు ఉంటే చట్టపరమైన వివరణ కోరడంలో తప్పులేదు కానీ, ఏ తప్పు చేయని జర్నలిస్టులపై కక్షసాధింపు చర్యలకు దిగడం అన్యాయమని వారు పేర్కొన్నారు. విలేకరుల గురించి వారు చేసిన కీలక వ్యాఖ్యలు:నిజం నిప్పు లాంటిది: విలేకరుల గొంతు నొక్కినంత మాత్రాన నిజాన్ని దాచలేరు.ప్రభుత్వానికి హెచ్చరిక: విలేకరులపై దాడులకు, అక్రమ అరెస్టులకు ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.ఐక్య పోరాటం: రాష్ట్రంలోని అన్ని జర్నలిస్ట్ సంఘాలను ఏకం చేసి, ఈ అణిచివేతపై పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని స్పష్టం చేశారు.?విలేకరి అంటే సమాజపు కన్నుదసమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎత్తిచూపే విలేకరి, ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం లాంటివాడు. అక్షరాన్ని ఆయుధంగా మలచుకుని ప్రజల పక్షాన నిలిచే జర్నలిస్టులపై భౌతిక దాడులు, అక్రమ కేసులు పెట్టడం అంటే.. సామాన్య ప్రజల గొంతుకను అణచివేయడమే.తక్షణమే విలేకరులపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని ఏడీజేఎఫ్,డీజేఎఫ్ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# హుస్నాబాద్ నుండి హన్మాపురంకు

# వెళ్లే రహదారిని కొంతమంది భూకబ్జాదారులు

**- బ్రోకర్లు కబ్జాకు యత్నం.? రోడ్డుకు అడ్డంగా నాటిన కడీలు..రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగగానే పరారైన దళారులు**

**- ప్రభుత్వ రహదారిని కబ్జాకు గురి చేస్తే.. రోడ్డుకు అడ్డంగా కడీలు నాటితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం : భువనగిరి తాసిల్దార్ జగన్మోహన్**



భువనగిరి(ప్రశ్న న్యూస్) హుస్నాబాద్ నుండి హన్మాపురం కు వెళ్లే రహదారిని కొంతమంది భూకబ్జాదారులు, బ్రోకర్లు కలిసి కడీలు నాటి రోడ్డు మూసివేసేందుకు ప్రయత్నించడంతో అక్కడ వ్యవసాయదారులు భువనగిరి తాసిల్దార్ జగన్మోహన్ కు కు ఫిర్యాదు చేయడంతో వెంటనే రెవెన్యూ సిబ్బందిని, హనుమపురం సెక్రెటరీనీ సంఘటన స్థలానికి పంపించి దర్యాప్తు చేపట్టారు. సర్వే నెంబరు 205, 207, 208 సర్వే నెంబర్లలో అసలు పట్టేదారులకే భూమి తక్కువగా ఉండడంతో అనేక ఇబ్బందులు పట్టేదారులు ఎదుర్కొంటున్నారు. ఆయా సర్వే నెంబర్లలో మిగులు భూమి ఉందని కొంతమంది దళారులు మోసగించి..ఒక్క ఎకరా ఐదు గంటల భూమి ఉన్నదని, దానిని దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని.. 50 సంవత్సరాలుగా హుస్నాబాద్ నుండి హన్మాపురమునకు ఉన్న రహదారిని మూసివేసి, ఈ స్థలము తమదే అంటూ నకిలీ పట్టేదారులు మగ్రి వసంత, మగ్రి చంద్రయ్య వారి కుమారులు ఇతరులు, (ఎలాంటి గుంట భూమిలేని, కాగితం కప్తా లేని భూమిని ఏనాడో అమ్ముకున్న నకిలీ పట్టేదారులు అల్లం మల్లేశ వారి కుమారులు) వారికి వత్తాసు పలుకుతున్న దళారులు నక్కల అంజయ్య, గుండెబోయిన నరసింహ, మంగళవారం ఉదయం పట్టేదారుల భూముల వద్దకు వచ్చి కడీలు నాటడం రహదారులకు అడ్డంగా కడీలు వేయడం రాత్రికి రాత్రి భూములు కొలవడం, కడీలు నాటుకోవడం వీరి నిత్యవృత్తి అయింది. ఈ భూములు తమదేనంటూ పట్టేదారులను బెదిరించడం, పట్టేదారులు వచ్చి వాటిని తీసివేయడం, గత సంవత్సరన్నర కాలంగా జరుగుతుంది. ఈ విషయమై ఇటీవల వ్యవసాయ పట్టేదారులైన మండవ శ్రీశైలం, అల్లం మహేష్ నిరంజన్ రెడ్డి, పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా నేటి వరకు ఎలాంటి ఫలితం లేకపోవడంతో భూ కబ్జాదారులు, దళారులు మరింత రెచ్చిపోయి, ఏకంగా ప్రభుత్వ రహదారినే కబ్జా చేసేందుకు ప్రయత్నం చేయడంతో బోనగిరి తహసిల్దార్ కు మంగళవారం మధ్యాహ్నం వ్యవసాయ పట్టేదారులు ఫిర్యాదు చేయడంతో ఆయన తమ సిబ్బందిని సంఘటన స్థలానికి పంపించి రహదారికు అడ్డంగా నాటిన కడీలను తొలగించాలని నకిలీ పట్టేదారులకు వారించినా, వాటిని తొలగించకపోవడంతో, ఈ విషయాన్ని సంబంధిత తమ అధికారి తహసిల్దార్ కు రిపోర్టు చేస్తామని వారన్నారు. ఈ విషయంపై భువనగిరి తాసిల్దార్ జగన్మోహన్ ను వివరణ కోరగా హుస్నాబాద్ నుండి హన్మాపురం కు గల ప్రభుత్వ రహదారిని మూసివేసేందుకు ఎవరు



ప్రయత్నించినా, అడ్డం కడీలు నాటిన, వాటిని వెంటనే తొలగించాలని,లేనియెడల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన కఠినంగా హెచ్చరించారు. హుస్సేనాబాద్ వ్యవసాయ రైతుల భూములపై భూ కబ్జాదారులు దళారులు కన్నేసి, పట్టేదారుల భూములను కబ్జా చేసుకుంటూన్నా, ఈ విషయంపై వ్యవసాయ పట్టేదారులు..పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా, పోలీసులు అంటి పట్టనట్లుగా వ్యవహరించడంలో అంతర్యమేమిటిని, ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా పోలీసు ఉన్నతాధికారులు చొరవ తీసుకుని భూకబ్జాదారులపై, అక్రమ దళారులపై ల్యాండ్ గ్రాఫింగ్ కేసులు నమోదు చేసి, అందుకు పాల్పడిన వారిపై, అనామకులను ఉసిగొలుపుతున్న ల్యాండ్ మాఫియా, పెద్ద తలకాయలపై చట్టరీత్యా చర్యలు తీసుకుని హుస్సేనాబాద్ గ్రామాన్ని ప్రశాంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని హుస్సేనాబాద్ వ్యవసాయ పట్టేదారులు పోలీసులను కోరుతున్నారు.(

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**మేడ్చల్(ప్రశ్న న్యూస్)** మేడ్చల్ లో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఈ కొనుగోలు కేంద్రాలను జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు.రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పంటను విక్రయించుకోవడం వల్ల నష్టాలు తగ్గి లాభాలు పెరుగుతాయని పేర్కొన్నారు..మేడ్చల్, ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిసర గ్రామాల రైతులకు ఈ కొనుగోలు కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,సమయానికి ధాన్యం కొనుగోలు జరిగేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.రైతులు తమ వరి ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రపరచి తీసుకురావాలని సూచించారు.వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని,రైతుల సంక్షేమం కోసం ఇలాంటి కొనుగోలు కేంద్రాలు కొనసాగుతాయని తెలిపారు..ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి ,అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రేగు రాజు కురుమ,తుంకి భిక్షపతి,మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు నడికొప్పు నాగరాజు (చాపరాజు) ముదిరాజ్,కౌడే మహేష్ కురుమ,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,పిఏసిఎస్ మాజీ చైర్మన్ అంతిరెడ్డి,మాజీ డైరెక్టర్లు మెట్టు వెంకట్ రాంరెడ్డి,సత్యనారాయణ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు నడికొప్పు రంజిత్ ముదిరాజ్,కాలేరు శ్రీకాంత్ వంజరి,వేముల రంజిత్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు,ఐకేపీ సిబ్బంది,వ్యవసాయ శాఖ అధికారులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**మేడ్చల్(ప్రశ్న న్యూస్)** మేడ్చల్ లో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఈ కొనుగోలు కేంద్రాలను జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు.రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పంటను విక్రయించుకోవడం వల్ల నష్టాలు తగ్గి లాభాలు పెరుగుతాయని పేర్కొన్నారు..మేడ్చల్, ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిసర గ్రామాల రైతులకు ఈ కొనుగోలు కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,సమయానికి ధాన్యం కొనుగోలు జరిగేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.రైతులు తమ వరి ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రపరచి తీసుకురావాలని సూచించారు.వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని,రైతుల సంక్షేమం కోసం ఇలాంటి కొనుగోలు కేంద్రాలు కొనసాగుతాయని తెలిపారు..ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి ,అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రేగు రాజు కురుమ,తుంకి భిక్షపతి,మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు నడికొప్పు నాగరాజు (చాపరాజు) ముదిరాజ్,కౌడే మహేష్ కురుమ,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,పిఏసిఎస్ మాజీ చైర్మన్ అంతిరెడ్డి,మాజీ డైరెక్టర్లు మెట్టు వెంకట్ రాంరెడ్డి,సత్యనారాయణ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు నడికొప్పు రంజిత్ ముదిరాజ్,కాలేరు శ్రీకాంత్ వంజరి,వేముల రంజిత్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు,ఐకేపీ సిబ్బంది,వ్యవసాయ శాఖ అధికారులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గౌడవెల్లి అండర్పాస్ బ్రిడ్జి నుండి

# గరీబ్ నగర్ కు రోడ్డు వెయ్యాలి

**- సౌత్ సెంట్రల్ రైల్వే డివిజన్ అధికారులను**

**కలిసిన గరిసెల సురేందర్ ముదిరాజ్**



**మేడ్చల్(ప్రశ్న న్యూస్)** గుండ్ల పోచంపల్లి డివిజన్ పరిధిలోని గౌడవల్లి లో రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న అండర్పాస్ బ్రిడ్జి రైల్వే వారు నిర్మాణం చేయుచున్నారు. ఈ నిర్మాణంతో అండర్పాస్ రిటర్న్ వాల్ వల్ల గరీబ్ నగర్ కు వెళ్లే రోడ్డు మూసివేశారు.దారి మూసి వేయడం వలన సుమారు 200 కుటుంబాలకు రాకపోకలకు పూర్తిగా ఇబ్బందులు ఎదుర్కొంటారని ప్రత్యయంగా అండర్పాస్ బ్రిడ్జి మీద నుండి గరీబ్ నగర్ కు రోడ్డు ఏర్పాటు చేయాలని హైదరాబాద్ నగరంలోని సౌత్ సెంట్రల్ రైల్వే కార్యాలయంలో రైల్వే అధికారులతో. కాంట్రాక్టర్లతో కలిసి సమావేశమై సమస్య వివరించి పరిష్కరించాలని గ్రామ మాజీ సర్పంచ్ తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మాజీ అధికార ప్రతినిధి గరిసెల సురేందర్ ముదిరాజ్ గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాజీ వార్డు సభ్యులు పాలకుర్తి మురళి గౌడ్ కు వినతిపత్రం అందజేశారు. దీంతో రైల్వే అధికారులు స్పందిస్తూ గరీబ్ నగర్ కాలనీవాసులకు కచ్చితంగా రోడ్డు ఏర్పాటు చేస్తామని గ్రామస్తులు కూడా అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ సమావేశంలో రైల్వే అధికారులు.

## మహిళా, బాలల చట్టాలపై విద్యార్థులకు అవగాహన

**- సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి**

**- భరోసా కోఆర్డినేటర్ సౌమ్య**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా భరోసా సెంటర్ ఆధ్వర్యంలో ఐ డ్రీమ్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు ఉత్సాహంగా హాజరై, చట్టాలపై, తమ హక్కులపై, వ్యక్తిగత భద్రతపై అవగాహన పొందారు.ఈ సందర్భంగా భరోసా కోఆర్డినేటర్ సౌమ్య మాట్లాడుతూ, విద్యార్థులు తమ హక్కులు, చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యంగా పోక్సో చట్టం, బాల్య వివాహ నిషేధ చట్టం వంటి అంశాలపై ప్రతి విద్యార్థి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఎలాంటి వేధింపులు, అనుచిత సంఘటనలు ఎదురైనా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని కోరారు.చిన్నారులపై లైంగిక వేధింపులు, దాడులు వంటి నేరాల నుంచి రక్షణ కల్పించేందుకు పోక్సో చట్టం అమల్లో ఉందని వివరించారు. బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు తెలిసినా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.లింగ వివక్షత పై మాట్లాడుతూ, అమ్మాయిలు, అబ్బాయిలకు సమాన హక్కులు ఉన్నాయని, విద్య, ఉద్యోగం, అవకాశాలు, గౌరవం విషయంలో ఎటువంటి తేడా ఉండకూడదని పేర్కొన్నారు. ప్రతి బాలుడికి విద్య, ఆరోగ్యం, రక్షణ, ప్రేమ, గౌరవంతో జీవించే హక్కు ఉందని తెలిపారు.అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని, ప్రమాద పరిస్థితుల్లో వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భరోసా టీమ్ సభ్యులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని పలు సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.

# వీళ్ళ అవినీతిని కట్టడి చేసేది లేదా.?

## తూతు మంత్రంగా నోటీసులు, పట్టించుకోని అధికారులు

## కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు

## ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులపై చర్యలు ఏవి.?






నగర అభివృద్ధి నియమాలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ, అదే అధికారులు అవినీతి, నిర్లక్ష్యం ప్రదర్శిస్తే పరిస్థితి ఎలా దిగజారుతుందో చర్లపల్లి ఉదాహరణగా మారింది.

కాప్రా (ప్రశ్న న్యూస్) కాప్రా సర్కిల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్ అక్రమ నిర్మాణాల కేంద్రమై మారిందనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. నగర అభివృద్ధి నిబంధనలు పూర్తిగా పక్కనబెట్టి, అనుమతులు లేకుండా భవనాలు నిర్మిస్తున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు కేవలం నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా రైల్వే స్టేషన్ మెయిన్ రోడ్, బీఎన్ రెడ్డి కాలనీ పరిసరాల్లో అక్రమ నిర్మాణాలు రోజురోజుకు పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం బాధ్యతలపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి తమ బాధ్యత ముగిసినట్లుగా వ్యవహరించడం వెనక ఆర్థిక లావాదేవీలే కారణమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏసీపీ కృష్ణ మోహన్, సెక్షన్ ఆఫీసర్ తుల్జాసింగ్, చైన్ మెన్‌ల ఆధ్వర్యంలోనే ఈ నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నా, అవి ఆగకపోవడం వెనుక అధికారుల నిర్లక్ష్యమా లేదా అవినీతి ఉన్నదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. "నోటీసులు ఇచ్చామనే కారణంతో బాధ్యత తప్పించుకోవడం సరికాదు. అక్రమ నిర్మాణాలు కళ్ల ముందే జరుగుతున్నా వాటిని నిలువరించకపోవడం, కూల్చివేత నువ్వు చేయకపోవడం వెనుక దాగి ఉన్న ప్రయోజనాలేమిటి?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారులపై ఉన్న ఈ ఆరోపణలు ప్రజల్లో అసహనాన్ని రేకెత్తిస్తున్నాయి. అనుమతులు లేకుండా నిర్మాణాలు సాగితే భవిష్యత్తులో నగర ప్రణాళికపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని, జిహెచ్ఎంసి కి రావలసిన ఆదాయం అవినీతి అధికారుల జేబుల్లోకి వెళుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక ఉన్నతాధికారుల పాత్రపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దిగువ స్థాయి సిబ్బంది, అధికారుల చర్యలపై పర్యవేక్షణ లేకపోవడం, వచ్చిన ఫిర్యాదులను పట్టించుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రజలు పేర్కొంటున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడంతో నిరాశ చెందిన




స్థానికులు ఇప్పుడు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) జోక్యం కోరుతున్నారు. కాప్రా జీహెచ్ఎంసి కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించాలని దానితో టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అవకతవకలపై స్పష్టత వస్తుందన్న ఆశలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలంటే బాధ్యులపై కఠిన చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



ఇప్పటికైనా ఎంఎంసీ కమిషనర్, ఉప్పల్ జోనల్ కమిషనర్, ఉన్నతాధికారులు మేల్కొని అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుని మున్సిపల్ నియమ నిబంధనలపై ప్రజల్లో నమ్మకం పునరుద్ధరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మరి దీనిపై ఉన్నత అధికారులు ఎలా స్పందిస్తారు వేచి చూడాలి.

# మాఫియా దెబ్బ.. ప్రజలు విలవిలా

## - తప్పంతా ప్రజలదేనట, ఇది అధికారుల కొత్త సిద్ధాంతం

## పెట్రోల్ పంపులలో నో స్టాక్ బోర్డులు, క్యూలైన్లు కడుతున్న వాహనాదారుడు

## - కృత్రిమ కొరతను సృష్టిస్తుంది ఎవరు.?- కట్టడి చేయడంలో ప్రభుత్వం వైఫల్యం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కరోనా సమయంలో చూశారా మెడికల్ మాఫియా మొన్నటి వరకూ గ్యాస్ మాఫియా నేడు పెట్రోలు, డీజిల్ మాఫియా. ఏదో ఒక సాకుతో ప్రజలను ఇబ్బందులు పాలు చేయడానికి మాఫియా నిరంతరం నడుస్తూనే ఉంటుంది. కరోనా సమయంలో మందులు, మాస్క్ లు, శానిటైజర్ల మాఫియా నడిచింది. ఒక సమయంలో మాస్క్ లు దొరక్క కూడా ప్రజలు ఆందోళనకు గురయి జేబులకు చిల్లు పెట్టుకున్నారు. పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమయిన సమయంలో గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రమయింది. ఇది కూడా మాఫియా సృష్టి. ఒక వైపు ప్రభుత్వం సిలిండర్ల కొరత లేకపోయినా గ్యాస్ డీలర్లు కొందరు అక్రమ దందా చేయడంతో వినియోగదారులు ప్యానిక్ కు గురయ్యారు. తాజాగా మరోసారి పెట్రోలు, డీజిల్ మాఫియా ఎంటరయింది.


### - స్టాక్ లేదంటూ..

పశ్చిమాసియాలో యుద్ధం జరగడం లేదు. అమెరికా - ఇరాన్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమలులో ఉంది. చర్చలకు రెండు దేశాలు సిద్ధమవుతున్నాయి. క్రూడాయిల్ ధరలు పెరుగుతాయని ఒకవైపు ప్రచారం జరుగుతుండటంతో పాటు చమురు సంస్థలు కూడా తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నట్లే కనిపిస్తుంది. బెంగాల్ ఎన్నికలు నేటితో పూర్తయితే ధరలు పెంచుకోవడానికి ప్లాన్ వేసినట్లు ప్రచారం జరుగుతుంది. దీంతో తగినంత స్టాక్ ను పెట్రోలు బంకులకు పంపడం లేదు.

పైగా నో క్రెడిట్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు చమురు సంస్థలు ప్రకటించడం కూడా ఈ ఇబ్బందికి ప్రధాన కారణమని చెప్పక తప్పదు. కొందరు పెట్రోలు బంకుల యజమానులు బ్లాక్ మార్కెట్ లో విక్రయిస్తున్నారన్న ఆరోపణలు కూడా లేకపోలేదు.

### - ప్రజలపై నెపాన్ని నెడుతూ..


పొరుగు రాష్ట్రాలైన ఒడిశా, ఛత్తీస్ గఢ్, కర్ణాటక, తమిళనాడులో లేని సమస్య ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో ఎందుకు వస్తుంది.? పైగా ప్రజలు ప్యానిక్ గురవుతున్నారంటూ అధికారులు చేస్తున్న ప్రకటనలు నవ్వుతెప్పిస్తున్నాయి. తమ తప్పిదాన్ని




కప్పిపుచ్చుకునేందుకు అధికార యంత్రాంగం నెపాన్ని ప్రజలపై నెడుతున్నారు. ఎవరైనా ఆ పరిస్థితుల్లో ఉంటే అంతే చేస్తారు. పెట్రోలు, డీజల్ కొరత ఉందని ఆంధ్రప్రదేశ్ లో నాలుగు రోజుల క్రితమే అధికారులకు తెలుసు. కానీ ఎందుకు తగిన చర్యలు తీసుకోలేదు. పైగా అందుబాటులో పెట్రోలు, డీజిల్ ఉందంటూ ప్రకటనలు చేస్తూ తమ పని అయిపోయినట్లు పోజులు కొడుతున్నారు. నిజానికి ప్రజలు తప్పేముంది? ప్రభుత్వం దీనికి బాధ్యత వహించాలి కదా? ఎందుకు ఇంత కొరత ఉందని ముందుగా అధ్యయనం చేసి ఉంటే ఈ సమస్య తలెత్తేది కాదు గదా? అన్న ప్రశ్నలకు మాత్రం సోకాల్డ్ ఐఏఎస్ ల నుంచి సమాధానం రాదు. మనం అడగలేం వారు చెప్పరు. మన ఖర్మ ఇలా కాలాల్సిందే.

# కాంగ్రెస్, ఎస్పీ, టీఎంసీ మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నాయి

## - మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము కట్టుబడి ఉన్నామన్న మోదీ



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదాన్ని అడ్డుకున్నారని కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే వంటి ప్రతిపక్ష పార్టీలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ అమలుకు కట్టుబడి ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు. పార్లమెంటులో ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి తాము ఎంతగానో ప్రయత్నించామని తెలిపారు. కాంగ్రెస్, ఎస్పీ, తృణమూల్ వంటి ప్రతిపక్ష పార్టీల నీచ రాజకీయం వల్లే ఆ చట్టం అమల్లోకి రాకుండా ఆగిపోయిందని విమర్శించారు. మహిళలు అభివృద్ధి చెందడం, అసెంబ్లీ, పార్లమెంటులకు రావడం ప్రతిపక్షాలకు ఇష్టంలేదని వ్యాఖ్యానించారు. అందుకే నాలుగు దశాబ్దాలుగా ఈ బిల్లును అడ్డుకున్నారని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడమే కాకుండా, తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని మండిపడ్డారు. లోక్ సభ, శాసనసభలలో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయడమనే మహాయజ్ఞం ప్రారంభించడానికి సిద్ధమవుతున్నామని ఆయన అన్నారు. మాతృమూర్తుల ఆశీస్సులు తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాల్లో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని అన్నారు. ఇది రాజకీయ పార్టీల కోసం తెచ్చింది కాదని, సాధారణ మహిళలు పార్లమెంటుకు, అసెంబ్లీకి రావడానికి తెచ్చిందని అన్నారు. కానీ ప్రతిపక్షాలు మాత్రం మహిళలు కేవలం కుటుంబాలకే పరిమితం కావాలని కోరుకుంటున్నాయని ఆరోపించారు.

# పోలింగ్‌కు ముందు నాటుబాంబులు లభ్యం

## - ఎన్ఐఏకు ఎన్నికల సంఘం కీలక సూచన




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పశ్చిమ బెంగాల్‌లో రెండో దశలో జరగనున్న సమస్యాత్మక పోలింగ్ పోలింగ్ బూత్?లకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ఈడీకి కీలక సూచన చేసింది. పోలింగ్‌కు కొన్ని రోజుల ముందు రాష్ట్రంలో నాటు బాంబులు లభించడం, స్వల్ప పేలుడు ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం అప్రమత్తమైంది. రెండో దశ పోలింగ్ కోసం ఈసీ అన్ని ఏర్పాట్లు చేసింది. సమస్యాత్మక ప్రాంతాల్లో భారీగా భద్రతను మోహరించింది. కార్యకర్తలను లక్ష్యంగా చేసుకోవడం, ఓటింగ్‌కు అంతరాయం కలిగించేందుకు దుండగులు బాంబులను ఉపయోగించే ప్రమాదం ఉందని ఈ పరిస్థితుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు సూచించింది. రాష్ట్రంలో పోలింగ్ రోజున, పోలింగ్ తర్వాత ఎటువంటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఈసీ తెలిపింది. దక్షిణ పరగణాలు జిల్లాలోని భాంగర్ ప్రాంతంలో ఇటీవల ఒక ఇంట్లో నాటు బాంబులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు ఎన్ఐఏ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టింది. బెంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకు గాను 152 చోట్ల తొలి దశలో ఈ నెల 23న పోలింగ్ పూర్తయింది. మిగతా 142 స్థానాల్లో నేడు పోలింగ్ జరగనుంది.

# ఇరాన్ పతనం అంచున ఉంది

## - వాళ్లే మాకు చెప్పారన్న ట్రంప్



న్యూయార్క్ (ప్రశ్న న్యూస్) ఇరాన్ పతనం అంచున ఉందని, ఈ విషయాన్ని స్వయంగా ఆ దేశ ప్రతినిధులే తమకు చెప్పారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. వీలైనంత త్వరగా హర్మూజ్ జలసంధిని కూడా తెరవాలని వారు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. హర్మూజ్ దిగ్బంధనాన్ని ముగించాలని వారు తమను కోరారని 'ట్రూత్' సోషల్ మీడియా వేదికగా ఆయన పోస్టు పెట్టారు. ఇరాన్ తమ నాయకత్వాన్ని చక్కదిద్దుకునే పనిలో ఉందని ఆసక్తికర వ్యాఖ్య చేశారు. సుదీర్ఘ యుద్ధం కొనసాగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, తమ దేశ ప్రతినిధులతో చర్చల విషయంలో ఇరాన్ ప్రభుత్వంలో ఉన్న అంతర్గత విభేదాలను వాళ్లు పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. అయితే ఇరాన్ నుంచి ఎవరి ద్వారా తనకు ఈ సమాచారం అందిందనే విషయాన్ని ఆయన వెల్లడించలేదు. అలాగే ఈ సంభాషణ నేరుగా జరిగిందా లేక మధ్యవర్తి ద్వారా తెలిసిందా? రిపబ్లికన్ ప్రభుత్వంలో ఎవరికి ఈ సమాచారం అందింది? అనే ప్రశ్నలపై కూడా వైట్ హౌస్ స్పందించలేదు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588